ప్రజా

# రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -127 | పేజీలు - 8 | వెల - 03/- | మంగళవారం19 ఆగస్టు 2025








# వాయు గండం

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

పలు జిల్లాల్లో జోరుగా కురుస్తున్న వర్షాలు

చెరువులను తలపిస్తున్న రహదారులు

-రైళ్ల రాకపోకులు క్రమబద్ధీకరణ

## అధికారులను అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు

భారీ వర్షాల నేపథ్యంలో సీఎస్ విజయానంద్‌తో సీఎంసమీక్ష

అల్పపీడనం వాయుగుండంగా మారనుందన్న వాతావరణ శాఖ హెచ్చరిక

ఉత్తరాంధ్రలో తాజా పరిస్థితిపై ముఖ్యమంత్రికి సీఎస్ వివరణ

అన్ని జిల్లాల కలెక్టర్లను వెంటనే అప్రమత్తం చేయాలని ఆదేశం

అవసరమైతే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని సూచన

జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని స్పష్టం

విశాఖపట్నం,**ఆగస్టు 18 రిపబ్లిక్ న్యూస్:-**బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది.. ఇక, వాయుగుండం ఎఫెక్ట్‌తో ఉత్తరాంధ్రవ్యాప్తంగా కుండపోత వర్షం కురుస్తోంది.. ఏజెన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.. మిగతాది 2లో...

# ఉక్రెయిన్ సమస్యకు శాంతియుత పరిష్కారమే మార్గం

మోదీకి ఫోన్ చేసిన పుతిన్..

ట్రంప్‌తో చర్చల వివరాలు వెల్లడి

పుతిన్-ట్రంప్ చర్చలను స్వాగతించిన భారత విదేశాంగ శాఖ

ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపైనా చర్చ

ఆగస్టు 21న మాస్కోకు భారత విదేశాంగ మంత్రి జైశంకర్



2లో.

# నరేంద్ర మోదీతో శుభాంశు భేటీ...

ప్రధానికి వ్యోమగామి అపురూప కానుక

అంతరిక్షంలోకి తీసుకెళ్లిన జాతీయ జెండాను ప్రధానికి బహూకరణ

తన యాత్ర అనుభవాలను, ప్రయోగాల వివరాలను పంచుకున్న శుక్లా

వ్యోమగామిని అభినందించిన ప్రధాని మోదీ



2లో.

# సీఈసీని తొలగించాలి


ఎలక్షన్ కమిషనర్ పై ఇండియా కూటమి కీలక నిర్ణయం!

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలంటూ పార్లమెంట్ లో కూటమి తీర్మానం!

ఓట్ చోరీ ఆరోపణలతో ముదిరిన వివాదం

రాహుల్ గాంధీకి వారం రోజుల అల్టిమేటం జారీ చేసిన సీఈసీ

న్యూఢిల్లీ,**ఆగస్టు 18 రిపబ్లిక్ న్యూస్:-**
ఎలక్షన్ కమిషన్, ఇండియా కూటమి మధ్య వివాదం ముదురుతోంది. రాహుల్ గాంధీకి వారం రోజులు గడువుతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అల్టిమేటం జారీ చేయడంపై ఇండియా కూటమి నేతలు భగ్గుమంటున్నారు. ఈ నేపథ్యంలో సీఈసీని తొలగించాలని పార్లమెంట్ లో తీర్మానం ప్రవేశపెట్టేందుకు కూటమి నేతలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సీఈసీని పదవిలో నుంచి తొలగించాలంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించే పద్ధతే పాటించాల్సి ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి.మిగతాది 2లో...





2లో.

# తాడిపత్రిలో తీవ్ర ఉద్రిక్తత..

భారీగా పోలీసు బలగాల మోహరింపు

దమ్ముంటే రా.. తేల్చుకుందాం!: పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి బహిరంగ సవాల్

హైకోర్టు అనుమతితో తాడిపత్రిలో అడుగుపెట్టనున్న కేతిరెడ్డి

# అమరావతికి కొత్త రూపు...

## సీఆర్డీఏ సమావేశంలో 9 ప్రతిపాదనలకు ఆమోదముద్ర

సీఆర్డీఏ సమావేశంలో చంద్రబాబు సర్కార్ కీలక అడుగులు

రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు రూ.904 కోట్ల కేటాయింపు

మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుకు భూ సమీకరణకు ఆమోదం

అమరావతిలోని కీలక ప్రాజెక్టుల కోసం ప్రత్యేక ఎస్పీవీల ఏర్పాటు

విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు అదనంగా చెరొక 100 ఎకరాలు

అమరావతి,**ఆగస్టు 18 రిపబ్లిక్ న్యూస్:-**
రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం 9 ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. మిగతాది 2లో...



# కొత్త బార్ లైసెన్స్ విధానాలు ఖరారు

రెస్టారెంట్ ఉండాలనే నిబంధన సడలింపు



అమరావతి,**ఆగస్టు 18 రిపబ్లిక్ న్యూస్:-:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త బార్ పాలసీ నిర్ణయం తీసుకుందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 840 బార్లు ఏపీ వ్యాప్తంగా ఉన్నాయని.. పదిశాతం కల్లు గీత కులస్థులకు కేటాయిస్తామని పేర్కొన్నారు.



# జనజీవనం అస్తవ్యస్తం

తెలంగాణ జిల్లాల్లో వర్షబీభత్సంతో నీట మునిగిన పంట పొలాలు

లోతట్టు ప్రాంతాలు జలమయం

హైదరాబాద్ **ఆగస్టు 18 రిపబ్లిక్ న్యూస్:-**
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. లోతట్టు ప్రాంతా లను వరదలు ముంచ టత్తుతున్నాయి. ఏజెన్సీ ప్రజలు అల్లాడుతు న్నారు. వాగులు వంకలు పొంగిపొ ర్లుతున్నాయి. ప్రాజెక్టుల గేట్లు తెరవడంతో కాలువల కట్టలు తెగి పంట పొలాలు వరద నీటిలో మునిగిపోయాయి.మిగతాది 2లో...



2లో.

# దేశంలో ఓట్ల దొంగలు

తెలంగాణలోనూ ఓట్ల చోరీకి కుట్రలుకలిసికట్టుగా వారి భరతం పట్టాలి

బహుజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం -బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది కిషన్‌రెడ్డి, మోడీనే..

: సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి

# చేయూతనివ్వండి

ఢిల్లీలో బిజీగా మంత్రి నారా లోకేశ్..

కేంద్రమంత్రులతో వరుస భేటీలు

-ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు వినతి

-వివిధ రోడ్డు ప్రాజెక్టులపై నితిన్ గడ్కరీతో చర్చలు

న్యూఢిల్లీ,**ఆగస్టు 18 రిపబ్లిక్ న్యూస్:-**
ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ– అయ్యారు. విదేశాంగమంత్రి జైశంకర్, జేపీ నడ్డా, హర్దీప్‌సింగ్ పురీ, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలని జైశంకర్‌ను కోరారు. మిగతాది 2లో...



# వాయు గండం

(మొదటి పేజీ తరువాయి)

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలతో జనం ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. పంట పొలాలు నీటమునిగి నష్టపోయామని రైతులు వాపోతున్నారు. విజయనగరం జిల్లాలో ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో అధిక వర్షపాతం నమోదైంది. వంగర, మెరకముడిదాం, దత్తిరాజేరు, గజపతినగరం, గుర్ల మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా.. బాడంగి, వేపాడ, లక్కవరపు కోట, కొత్తవలస, పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. భోగాపురం విమానాశ్రయ నిర్మిత ప్రాంతంలోని లోతట్టు- ప్రాంతాల నుంచి వర్షపునీరు రావడంతో తూడెం, చినకౌలువాడ, పెదకౌలువాడ, బైరెడ్డిపాలెం వాసులు ఇబ్బందులు పడుతున్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జలాశయాలు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి. విశాఖ ఫిషింగ్ హార్బర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఓడరేవు ప్రాంతమంతా వర్షం నీరు నిండి.. చేపల వ్యాపారులు, మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి, అనంతవరం, తదితర ప్రాంతాల్లో వర్షాలకు వరినాట్లు- నీట మునిగాయి. రెండు వారాల క్రితమే నాట్లు- వేశామని రైతులు చెబుతున్నారు. పొలాల పైనుంచి వర్షం నీరు ప్రవహిస్తోంది. మరికొందరు నాట్లు- వేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోనూ వర్షం విస్తారంగా కురుస్తోంది. తొండంగి మండలంలో అత్యధికంగా 55.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో గొల్లప్రోలు మండలంలోని సుద్దగడ్డ వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో కాలనీవాసులు రాకపోకలు సాగించేందుకు తాత్కాలిక మార్గాన్ని ఏర్పాటు-చేసుకోగా.. అది నీట మునగడంతో కొత్త వంతెనపై ప్రజలు ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. గొల్లప్రోలు మండలంలో దాదాపు 1000 ఎకరాలు ముంపునకు గురైంది. గడచిన 24 గంటల్లో విశాఖలోని కాపులుప్పాడలో 15.3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది.. విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ.. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరంజ్ ఎలెర్ట్ జారీ అయ్యింది.. నేడు పలు ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా.. తీరం వెంబడి ఈదురు గాలుల ప్రభావం కొనసాగుతోం.. కోస్తా తీరం వెంబడి పోర్టులకు మూడవ నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు.. వాయుగుండం ఎఫెక్ట్‌తో అప్రమత్తమైన తూర్పు కోస్తా రైల్వే శాఖ.. కేకే లైన్‌లో పలు రైళ్లు దారి మళ్లించింది.. మరికొన్ని రైళ్లు రద్దు చేసినట్టు ప్రకటించారు.. మరోవైపు, అరకు పర్యాటక రైలు ఇవాళ, రేపు రద్దు చేసినట్టు- అధికారులు ప్రకటించారు.. ఇక, దారిమళ్లిన రైళ్లను పరిశీలిస్తే.. 18515 విశాఖ - కిరండోల్ నైట్ ఎక్స్ ప్రెస్ ను దారిమళ్లించారు.. ఇప్పటికే అరకు చేరుకున్న 58501 విశాఖ - కిరండోల్ రైలును వెనక్కి రప్పిస్తున్నారు అధికారులు.. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో కురుస్తున్న కుండపోత వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. విజయానంద్‌తో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో నెలకొన్న తాజా పరిస్థితులను సీఎస్ ముఖ్యమంత్రికి వివరించారు.



పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లను తక్షణమే అప్రమత్తం చేయాలని సీఎస్‌ను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఎదురయ్యే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. “ప్రజలకు సమాచారం అందించేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో వెంటనే ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి. అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి” అని ముఖ్యమంత్రి అన్నారు. వర్షాల తీవ్రత పెరిగితే విద్యార్థుల భద్రత దృష్ట్యా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించే విషయాన్ని పరిశీలించాలని కూడా ఆయన సూచించారు. ముందస్తు సన్నద్ధత, అప్రమత్తతే మనల్ని కాపాడతాయని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# రాష్ట్ర అభివృద్ధికి చేయూతనివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల ఏపీ బృందం సింగపూర్ పర్యటన వివరాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి కేంద్ర మంత్రికి నారా లోకేశ్ వివరించారు. జేపీ నడ్డాతో సమావేశమైన రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 21 నాటికి సమస్యను పరిష్కరిస్తామని ఆయనకు నడ్డా హామీ ఇచ్చారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీని కూడా మంత్రి లోకేశ్ కలిశారు. బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం అందించాలని కోరారు. ఓఎన్‌జీసీకి చెందిన జాక్ ఆఫ్ రిగ్ కాంట్రాక్టు సాధనకు సహకరించాలని కోరారు. ఏపీలో దీపం-2 పథకానికి మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నిర్మలా సీతారామన్‌ను ఆయన కలిశారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్.. ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రం గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో నారా లోకేష్ భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై చర్చించారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు - మచిలీపట్నం నడుమ ఆరులైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ భేటీకి సబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు - మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటు- రాజధాని ప్రాంత





అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ - అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ 65 కీలక పాత్ర పోషిస్తుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్ - గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్‌లో చేర్చాలని సూచించారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఎన్‌హెచ్ - 16 వెంట విశాఖపట్నంలో 20 కిలోమీటర్లు, విజయవాడలో 14.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ÷-లపై ఓవర్ ఫ్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్‌లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని వివరించారు. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్‌ఎఐ, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ-, డెవలప్‌మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు - ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు నడుమ ఎన్‌హెచ్ 544డీ, కాకినాడ పోర్టు - ఎన్‌హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాల్సిందిగా కోరారు. బెంగుళూరు - చెన్నయ్ రహదారికి డైరక్ట్ కనెక్టివిటీ- కోసం కుప్పం- హోసూరు - బెంగుళూరు నడుమ 56 కిలోమీటర్ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేష్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ- (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేందప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ- కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ -టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# అమరావతికి కొత్త రూపు...

(మొదటి పేజీ తరువాయి)

రాజధాని అమరావతిలో చేపట్టే వివిధ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు సీఆర్డీఏ అథారిటీ తన ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ , స్మార్ట్ ఇండస్ట్రీస్, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్ వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు చేసేందుకు అంగీకారాన్ని తెలిపింది. మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూ సమీకరణ చేసేందుకు కూడా అథారిటీ ఆమోదించింది. మంగళగిరిలోని ఆత్మకూరు వద్ద 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్ ను ఏర్పాటు చేసేందుకు భూ సమీకరణ చేయాలన్న సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ అమోదాన్ని తెలియచేసింది. దీని కోసం ప్రత్యేకంగా ఎల్పీఎస్ నిబంధనలకు కూడా అథారిటీ ఆమోదించింది. గోల్డ్ క్లస్టర్ వద్ద ప్రత్యేక ఎకో సిస్టం వచ్చేలా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రూ.5 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని.. 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని సీఆర్డీఏ అథారిటి అభిప్రాయం వ్యక్తం చేసింది. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామ పంచాయితీల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ కింద రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధృవీకరణ సర్టిఫికెట్‌లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలిపింది. అమరావతి రాజధాని నగరంలో సీవరేజ్ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రూ. 411 కోట్లు, అలాగే వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు చేసేందుకు అథారిటీ అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు సీఎం అధ్యక్షతన అథారిటీ ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టే నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేసేలా ఆన్ లైన్ లో ఉంచాలని అన్నారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలు పూర్తిచేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్ సిటీ లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ , రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు. రాజధాని ప్రాంతంలో కాలుష్య రహిత పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రతిష్ఠాత్మక బయో ఇంజినీరింగ్ యూనివర్సిటీ కూడా అమరావతికి రానుందని సీఎం పేర్కొన్నారు. దేశంలో మరే ప్రాంతానికీ లేని భౌగోళికపరమైన సానుకూలతలు అమరావతికి ఉన్నాయని... అందుకే ఇక్కడ చేపట్టే నిర్మాణాలన్నీ ఐకానిక్ గా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రాజెక్టు

# తాడిపత్రిలో తీవ్ర ఉద్రిక్తత..

## భారీగా పోలీసు బలగాల మోహరింపు

తాడిపత్రి **ఆగస్టు 18 రిపబ్లిక్ న్యూస్:-**

అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయ వేడి మరోసారి తారస్థాయికి చేరింది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పట్టణంలోకి అడుగుపెట్టనివ్వబోమని టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తేల్చిచెప్పారు. “కేతిరెడ్డీ.. దమ్ముంటే తాడిపత్రికి రా.. తేల్చుకుందాం” అంటూ బహిరంగ సవాల్ విసిరారు. హైకోర్టు ఆదేశాలతో ఈరోజు పెద్దారెడ్డి తాడిపత్రికి రానున్న నేపథ్యంలో, ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం ముదరడంతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హైకోర్టు ఆదేశాల ప్రకారం, ఈరోజు కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రికి తీసుకురావాలని న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. గతంలో తనను పట్టణంలోకి రాకుండా అడ్డుకున్నారంటూ పెద్దారెడ్డి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, కోర్టు ఆదేశాలు ఎన్ని ఉన్నా పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానిచ్చే ప్రసక్తే లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. “ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కేతిరెడ్డి, ఆయన అనుచరులు చేసిన దౌర్జన్యాలకు, అక్రమాలకు ప్రజలకు సమాధానం చెప్పాలి. చట్టాలు, న్యాయాలు మీకు ఒకలా, మాకు ఒకలా వర్తిస్తాయా?” అని ఆయన ప్రశ్నించారు. తనకు వ్యక్తిగతంగా పెద్దారెడ్డిపై కక్ష లేదని, కానీ ఆయన చేసిన పనులను మాత్రం ప్రజలు మర్చిపోలేదని అన్నారు. ముందు తాడిపత్రికి రావడం కాదు, అక్రమంగా నిర్మించిన తన ఇంటి సంగతి చూసుకోవాలని పెద్దారెడ్డికి హితవు పలికారు.

# కొత్త బార్ లైసెన్స్ విధానాలు ఖరారు

## రెస్టారెంట్ ఉండాలనే నిబంధన సడలింపు

(మొదటి పేజీ తరువాయి)

కొత్త వారు ఈ వ్యాపారంలోకి రావడానికి కొన్ని మార్పులు చేశామని వివరించారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాలని.. ఈసారి ఈ నిబంధన సడలించామని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు- చేసుకోవచ్చని సూచించారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షల లైసెన్స్ ఫీజు ఉంటుందని కమిషనర్ నిశాంత్ కుమార్ వెల్లడించారు. 50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉంటే రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు ఉంటు-ందని చెప్పారు. అలాగే 5 లక్షలపైన జనాభా ఉంటే లైసెన్స్ ఫీజ్ రూ. 75 లక్షలు ఉంటుందని ప్రకటించారు. ప్రతి ఏడాది పదిశాతం ఈ ఫీజులు పెంచుతామని వెల్లడించారు. గతంలో ఒకేసారి ఆగస్టు నెలలోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదని గుర్తుచేశారు. ఈసారి ఆరుసార్లుగా చెల్లింపులు జరపవచ్చని సూచించారు. గతంలో బార్లు ఉదయం 11గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవని... ఈసారి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లకు అనుమతి ఉంటు-ందని స్పష్టం చేశారు. అన్ని కేటగిరీల్లో దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలుగా నిర్ణయించామని నిశాంత్ కుమార్ చెప్పుకొచ్చారు.

# ఉక్రెయిన్ సమస్యకు శాంతియుత పరిష్కారమే మార్గం

## మోదీకి ఫోన్ చేసిన పుతిన్.. ట్రంప్‌తో చర్చల వివరాలు వెల్లడి

న్యూఢిల్లీ, **ఆగస్టు 18 రిపబ్లిక్ న్యూస్:-**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై జరుగుతున్న శాంతి చర్చల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కాలో జరిగిన సమావేశం ముఖ్య వివరాలను, తన విశ్లేషణను మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా, ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ మొదటి నుంచి విశ్వసిస్తోందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ దిశగా జరిగే అన్ని ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫోన్ కాల్ అనంతరం ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. “నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్ ఫోన్ చేసినందుకు, అలస్కాలో ట్రంప్‌తో జరిగిన సమావేశం వివరాలను పంచుకున్నందుకు ధన్యవాదాలు. ఉక్రెయిన్ సమస్యకు శాంతియుత పరిష్కారం కోసం భారత్ నిలకడగా పిలుపునిస్తోంది. ఈ విషయంలో జరిగే అన్ని ప్రయత్నాలకు మద్దతిస్తుంది. రాబోయే రోజుల్లో మా మధ్య చర్చలు కొనసాగుతాయని ఆశిస్తున్నాను” అని ఆయన పేర్కొన్నారు. ఈ సంభాషణలో ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక, ప్రాధాన్యత కలిగిన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పలు ద్వైపాక్షిక అంశాలపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నారు. గత వారం అలాస్కాలోని ఆర్కిటిక్ వారియర్ కన్వెన్షన్ సెంటర్‌లో పుతిన్, ట్రంప్ మధ్య దాదాపు మూడు గంటల పాటు చర్చలు జరిగాయి. ఈ భేటీలో కొంత పురోగతి సాధించినప్పటికీ, తక్షణమే కాల్పుల విరమణపై ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ఈ చర్చలపై భారత విదేశాంగ శాఖ కూడా స్పందిస్తూ, “పుతిన్, ట్రంప్ మధ్య జరిగిన సమావేశాన్ని భారత్ స్వాగతిస్తోంది. శాంతి స్థాపనలో వారి నాయకత్వం ప్రశంసనీయం. చర్చలు, దౌత్యం ద్వారానే ముందుకు సాగడం సాధ్యం” అని ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, ఈ నెల 8వ తేదీన కూడా పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి, ఉక్రెయిన్ పరిణామాలపై చర్చించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, ఈ నెల 21న భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాస్కోలో పర్యటించనున్నారు. అక్కడ రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో సమావేశమై వాణిజ్యం, ఆర్థిక, సాంస్కృతిక సహకారంపై జరిగే అంతర్ ప్రభుత్వ కమిషన్ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి.

# దేశంలో ఓట్ల దొంగలు

హైదరాబాద్ **ఆగస్టు 18 రిపబ్లిక్ న్యూస్:-**

దేశంలో ఓట్ల దొంగలు పడ్డారని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు దొంగ ఓట్లతో కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారనీ, తెలంగాణలో కూడా ఈ తరహా కుట్రలకు తెరలేపారని చెప్పారు. మహారాష్ట్రలో ఎన్నికల కమిషన్ నాలుగు నెలల్లో కోటి ఓట్లను నమోదు చేసిందని గుర్తు చేశారు. ఈ రకంగా అంబేద్కర్ పుట్టిన గడ్డ మీద రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారని విమర్శించారు. దొంగ ఓట్లతోనే మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఓట్ల చోరీ దేశం నలుమూలలా జరుగుతోందనీ, బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారని గుర్తు చేశారు. బతికున్న వారిని చనిపోయినట్టుగా చూపారని తెలిపారు. ఈ కుట్రను రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పారు. తప్పు చేసిన వారిని వదిలేసి తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడగటమేంటని ప్రశ్నించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహ ఏర్పాటుకు సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం రవీంద్రభారతిలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఓటు హక్కును దొంగిలించిన వారిని శిక్షించాలంటూ రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారనీ, త్వరలో తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆ పాదయాత్రలో పాల్గొని మద్దతిస్తామని తెలిపారు. అందరం కలిసికట్టుగా ఓట్ చోరీ కుట్రదారుల భరతం పట్టాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడం తమ బాధ్యతనీ, ఆ క్రమంలో సమస్య వచ్చినప్పుడు పోరాడేందుకు బహుజనులు నైతిక మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు. విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుందని రేవంత్ చెప్పారు. నాణ్యమైన చదువు, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. బహుజనులంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలనీ, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాలనేవి వర్ధంతులు, జయంతుల కోసం కాదనీ, అవి వారి స్ఫూర్తిని మనలో రగిలించేందుకేనని చెప్పారు. అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# సీఈసీని తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

మూడింట రెండొంతుల సభ్యుల మెజారిటీతో పార్లమెంట్ తీర్మానం పాస్ చేయాల్సి ఉంటుంది. మిస్ బిహేవియర్ లేదా సదరు బాధ్యతల నిర్వహణకు అర్హత లేదని నిరూపణ అయితే సీఈసీని పదవి నుంచి తొలగించవచ్చు. ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని, అధికార ఎన్డీయే కూటమి ఓట్ల చోరీకి ఎలక్షన్ కమిషన్ సహకరిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు తీవ్ర వివాదం రేపాయి. ఈ ఆరోపణలపై ఎలక్షన్ కమిషన్ ప్రత్యేకంగా ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఓట్ చోరీ అనే పదం ఉపయోగించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగాన్ని అవమానించడమేనని విమర్శించింది. ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించడంతో పాటు డిక్లరేషన్ ఇవ్వాలని రాహుల్ గాంధీని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ డిమాండ్ చేశారు. ఇందుకు ఏడు రోజులు గడువు ఇస్తూ ఆలోగా డిక్లరేషన్ ఇవ్వకుంటే తన ఆరోపణలు తప్పని ఒప్పుకుంటూ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీకి అల్టిమేటం జారీ చేశారు.

# జనజీవనం అస్తవ్యస్తం

(మొదటి పేజీ తరువాయి)

నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, ములుగు, సంగారెడ్డి, కామారెడ్డి, మంచిర్యాల, కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరామసాగర్ ప్రాజెక్ట్‌కు భారీగా వరద వస్తోంది. స్థానికంగా కురుస్తున్న వర్షాల తోపాటు మహా రాష్ట్ర నుంచి పెద్దఎత్తున వరద వస్తుండటంతో గోదావరి నది గుండా ప్రాజెక్టులోకి ప్రవహిస్తూ ప్రస్తుతం ప్రాజెక్టులోకి 1,25,400 క్యూసెక్కుల నీరు చేరుతోంది. అధికారులు ప్రాజెక్టు 8 గేట్ల నుంచి 25వేల క్యూసెక్కుల నీటిని గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నారు. క్రమంగా వరద పెరగడంతో సాయంత్రానికి 39 గేట్లు ఎత్తారు. ఎగువ ప్రాంతాల నుంచి లక్ష 52వేల క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్టు ప్రాజెక్టు ఎస్ఈ తెలిపారు. నిజాంసాగర్ మండల కేంద్రంలోని నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లను తెరిచారు.

# స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 50% శాతం రిజర్వేషన్ కల్పించాలి -బిఎస్పీ డిమాండ్





**చిత్తూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 ( రిపబ్లిక్ న్యూస్ )**
బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈరోజుబహుజన సమాజ్ పార్టీ చిత్తూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీ లకు 50% రిజర్వేషన్లు కల్పించాలని చిత్తూరు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమంలి చేపట్టారు అనంతరం చిత్తూరు జిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి, సురేంద్రబాబు, జిల్లా ఇన్చార్జిలు శివాడి గోవిందు, బ్రాహ్మణపల్లి లోకనాథం, జిల్లా ఉపాధ్యక్షులు వై, నాగూర్, ప్రధాన కార్యదర్శి%ఎ%, ఉదయ్ కుమార్, కోశాధికారి మద్దెల బాబు తదితరులు మాట్లాడుతూ.. దేశంలోనే కాక రాష్ట్రంలో కూడా జనాభాలో సగభాగమైన బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికలలో 50% శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు లేకుంటే బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీసీలు బహుజన్ సమాజ్ పార్టీ వెంట నిలవాలని అప్పుడు వారు అధికారంలో భాగస్వాములు అవుతారని బీసీ సోదరులు కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో పూతలపట్టు అసెంబ్లీ అధ్యక్షులు ఉప్పలపాటి పూర్ణచంద్ర, పలమనేరు అసెంబ్లీ అధ్యక్షులు అమరనారాయణ, పుంగనూరు అసెంబ్లీ అధ్యక్షులు అంజప్ప, ఉపాధ్యక్షులు మహానంది గారు, జీడి నెల్లూరు అసెంబ్లీ అధ్యక్షులు కలవకుంట హరిబాబు, పూతలపట్టు మండల అధ్యక్షుడు కాళిదాస్, ఐరాల మండల ఇన్చార్జ్ కలికిరి వానాద్రి, వెదురుకుప్ప%శీ% మండల అధ్యక్షులు ఉంగరాల నాగేశ్వరరావు,%ఖ%, తిమోతి, ఆనంద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మండలంలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 375,వ జయంతి ఉత్సవాలు గౌడ సంఘం అధ్యక్షుడి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షులు బండి నరేష్ గౌడ్, క్యాషియర్ బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మల్యాల బుచ్చి లింగం, కోరుట్ల గౌడ సంఘ మండల అధ్యక్షులు బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న మండల అధ్యక్షులు బొల్లపెల్లి రాజలింగం గౌడ్, బండి మురళి గౌడ్, గాజర్ల గంగాధర్ గౌడ్, కుంట శ్రీనివాస్ గౌడ్, బొమ్మ కంటి వెంకట్ గౌడ్, బండి ప్రభాత్ గౌడ్, బండి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




**మాదాపూర్ గ్రామంలో....**
కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు గరిపెల్లి హరీష్ గౌడ్ మాట్లాడుతూ సర్వయ్ పాపన్న గౌడ్ బహుజనుల పక్షాన పోరాడినా వీర యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గరిపెల్లి హరీష్, ఉపాధ్యక్షులు గరిపెల్లి అరుణ్, గోడిసేలా తిరుపతి, బండి తిరుపతి, శేఖర్, నగేష్, రంజిత్, మాజీ సర్పంచ్ దరిశెట్టి రాజేష్, మాజీ ఎంపీటీసీ కృష్ణరెడ్డి, మాజీ ఎంపీటీసీ లచ్చయ్య, మల్లారెడ్డి, గణేష్, లింబాద్రి, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్ కి రేగ్యులర్ వార్డెన్ ని నియమించాలి

## సాంఘిక సంక్షేకం హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి






**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల కేంద్రంలో,యెను పాటించిని హాస్టల్, స్థానిక ఉన్న బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్లో 6 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవడం జరిగింది, అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్, ఆర్ వి ఎఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్ర నాథ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న, రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్, ఏఐ వైఎఫ్ మండల కార్యదర్శి మహబూబ్ బాషా, లు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్ లో 100 మంది విద్యార్థులు ఉండగా తక్కువ సంఖ్యలో ఉన్న విద్యార్థులకు సరిగా అన్నం పప్పు సాంబార్ ఇవి ఏమీ లేకపోవడం చాలా బాధాకరమైనది విషం అని అన్నారు, అలాగే హాస్పిటల్ లో ఉన్న విద్యార్థులకు కుళ్లిపోయిన కూరగాయలతో చాలీచాలని ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారు అని అన్నారు, అంతేకాకుండా సాంఘిక సంక్షేమ హాస్టల్ లో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు నాన్న అవస్థలు పడుతుంటే వార్డెన్ మాత్రం ఓర్వకల్లు ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ కు ఇన్చార్జ్ గా ఉండటంవల్ల విద్యార్థులు ను పట్టించుకోనే నాదు డే లేరు అని వారు అన్నారు, అనంతరం మండల ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి ఓర్వకల్లుమండల ఎమ్మార్వో విద్యాసాగర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, స్పందించి ఎమ్మార్వో విద్యార్థుల సమస్యలు ఏవైనా సరే తొందరగా తీరుస్తామని అలాగే విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించేలా చేస్తానని వార్డెన్ పై చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో విద్యాసాగర్ తెలిపారు, అనంతరం ఈ కార్యక్రమంలో నాయకులు మధు ,రామ్, తదితరులు పాల్గొన్నారు

# స్త్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక గొప్ప వరం


## :-కురువ.రమేష్(నందికొట్కూరు నియోజవర్గం టిడిపి యువ నాయకుడు).

**పాములపాడు ఆగస్టు 18 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు లోని, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో స్త్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక గొప్ప వరం అని నందికొట్క నియోజవర్గం యువ నాయకుడు %ఐ% ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ కురువ. రమేష్ అన్నారు. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజవర్గ టిడిపి యువ నాయకుడు కే.రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన స్త్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల జీవితాలలో పరిమళాలను వెదజల్లిందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ అంటే ఏ-ఆడపడుచులు, పి.పైసా ఖర్చు లేకుండా, ఎస్-సంతోషంగా, ఆర్-రాష్ట్రమంతటా, టి-తిరిగే ప్రయాణ సౌకర్యం, సి-చంద్రబాబు కల్పించిన అద్భుతమైన అవకాశం అని నిర్వచనం అన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పేద,మధ్యతరగతి కుటుంబాల మహిళలు తీర్థయాత్రలకు, దేవాలయాల దర్శనానికి, మంచి మంచి అద్భుతమైన ప్రదేశాలకు, పురాతనమైన కట్టడాలు చూడడానికి వెళ్లాలన్న చిరుకాల కోరికలు ఉన్నా కూడా ఆర్థిక ఇబ్బందులతో చూడలేకపోయేవారని, ఇప్పుడు ఈ అవకాశంతో సంతోషంగా ఎక్కడికైనా వెళ్ళవచ్చు అన్నారు. రైతు కుటుంబాల మహిళలు, చిన్నచిన్న వ్యాపారం చేసుకునే


మహిళలు తమ వస్తువులను పల్లెటూరు నుండి మండల కేంద్రాలలో ఉన్న సంతలకు, పట్టణాల్లో ఉన్న రైతు బజారులకు, మరి ఎక్కడికైనా తీసుకెళ్లి అమ్ముకోవడానికి ఉచిత ప్రయాణము ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చాలామంది పేదలు మారుమూల పల్లెల నుండి గర్భవతులను, అనారోగ్య కారణాలతో పట్టణాల్లో ఉన్న హాస్పిటల్ లకు వెళ్లడానికి బస్సు చార్జీలు లేక నానా అవస్థలు పడేవారని, ఎవరైనా చనిపోతే కూడా శవాలను ఇంటికి తీసుకెళ్లాలన్నా కూడా అంబులెన్స్ లో తీసుకెళ్లడానికి డబ్బులు లేక చాలా మంది ఇబ్బంది పడేవారున్నారు. ఎవరైనా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేయాలంటే తమ ఒరిజినల్ ఆధార్ కార్డు కానీ, రేషన్ కార్డు గాని, ఓటర్ ఐడి కార్డు గాని తీసుకొని వేలాలన్నారు. ఈ అవకాశం మహిళలకు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, పెద్ద పెద్ద నగరాలలో అయితే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం చేయవచ్చును అన్నారు. అదేవిధంగా స్త్రీ శక్తి పథకం వర్తించని నాన్ స్టాప్ సర్వీసులలో, అంతరాష్ట్ర సర్వీసులలో, కాంట్రాక్టు సర్వీసులు అంటే ప్రైవేటు బస్సులలో, ప్యాకేజీ టూర్స్ లలో, సప్తగిరి ఎక్స్ప్రెస్ లలో, అల్ట్రా డీలక్స్ లలో, సూపర్ లగ్జరీ లలో, స్టార్ లైనర్, ఏసీ బస్సులలో, ఇతర రాష్ట్రాల బస్ సర్వీస్ లలో డబ్బులు చెల్లించి ప్రయాణం చేయాలన్నారు. కనుక రాష్ట్రంలోని మహిళలందరూ బస్సులలో సీట్ల కోసం గొడవలు పడకుండా, సామరస్యంతో, శాంతియుతంగా స్నేహపూర్వకంగా సేఫ్టీగా ప్రయాణం చేసి, అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ముఖ్యమంత్రి- చంద్రబాబు నాయుడు కి , ఉప ముఖ్యమంత్రి- పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర ఐటీ %ఐ% విద్యాశాఖ మంత్రి- నారా లోకేష్ బాబుకు, మన నంద్యాల ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరి కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

# ప్రజావాణిలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 18(రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బండి సతీష్ అనే వ్యక్తి సోమవారం కలెక్టరేట్ లో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు బండి సతీష్ తండ్రి మధునయ్య కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేటలో ప్రాథమిక పాఠశాలలో గత 45 సంవత్సరాలుగా పార్ట్ టైం స్వీపర్ గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున తన తండ్రి విధి నిర్వహణలో విషపురుగు కాటు వేయడంతో అస్వస్థతకు గురై కరీంనగర్ ఆస్పత్రులో చేర్పించామని, ఆరోగ్యం విషమించడంతో, 29 తేదీన వరంగల్ ఎంజీఎం కి తరలించగా, చికిత్స పొందుతూ, అక్కడే మృతి చెందాడని. విధి నిర్వహణలో చనిపోవడంతో, తమ కుటుంబానికి న్యాయం చేయాలని పాఠశాల ఆవరణలో మృతదేహంతో, మృతుని బంధువులు ఆందోళన చేపట్టడంతో అధికారులు ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని మాట ఇచ్చినప్పటికీ ఇంతవరకు నెరవేర్చకపోను, ఆఫీసులో చుట్టూ తిప్పించుకుంటున్నారని, ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నాడు. అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ న్యాయం జరగడం లేదని, ఆందోళన చెంది సోమవారం కలెక్టరేట్లో నిర్వహిస్తున్న, ప్రజావాణిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే స్పందించిన అధికారులు 108 కి ఫోన్ చేసి సతీష్ ని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి తరలించారు.

# రైతాంగానికి యూరియా అందించి ఆదుకోవాలి :-సిపిఐ



**నందికొట్కూరు, ఆగస్టు 18( రిపబ్లిక్ న్యూస్):**
రైతాంగానికి సకాలంలో యూరియా అందుబాటులో ఉంచి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా నాయకులు రఘురాంమూర్తి ,పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు గారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు శ్రమించి వేసుకున్న పంటకు సకాలంలో యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల పంటను కాపాడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతాంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని వేలకు వేలు పెట్టుబడి పెట్టి రైతులు మొక్కజొన్న కంది, పత్తి, మిరప ఉల్లి తదితర పంటలు వేసుకున్నప్పటికీ యూరియా కొరత ఉండటంతో పంట ఎదుగుదల లేక తక్కువ దిగుబడి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ గగ్గోలు పెడుతున్నరని,పట్టణంలో కొన్ని పెస్టి సైడ్స్ దుకాణాలలో నాన్ యూరియా ఉన్నప్పటికీ వాటిని కొనుగోలు చేయడానికి వెళ్ళిన రైతులను దుకాణదారులు దానితోపాటు వివిధ రకాలైన రసాయనిక ఎరువులు తీసుకుంటే తప్ప నాన్ యూరియా అమ్మడం లేదని అలాంటి దుకాణాలపై చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడి రైతులకు సకాలంలో యూరియా అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు హెచ్చరించారు.

# వర్షాలకు కూలిన మట్టి మిద్దె తృటిలో తప్పిన ప్రమాదం




**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం పాలకోలను గ్రామంలో సోమవారం తెల్లవారుజామున భారీ వర్షాలకు మట్టి మిద్దె కూలిపోయింది, గ్రామానికి చెందిన పెద్ద మల్లయ్య అనే వ్యక్తికి చెందిన ఇల్లు కూలిపోయిన ఆరు మంది కుటుంబీకులు నిరాశ్రయులయ్యారు కాగా మట్టి మిద్దె కూలిన సమయంలో కుటుంబ సభ్యులు వేరే గదిలో ఉండడంతో ప్రాణనష్టం తృటిలో తప్పిపోయింది, నిరుపేద నైనా తమకు బిల్డింగ్ త్వరగామంజూరు చేయాలని లేదంటే రోడ్డును ఉండాల్సి వస్తుంది నాపై దయవుంచి బిల్డింగ్ మంజూరు చేయాలని బాధితుడు పెద్ద మల్లయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఈడిగ గౌడ్ సంక్షేమ సంఘం లో గౌడు అధ్యక్షులు కె ఈ కుమార్ గౌడ్ ఫోటోకి పూలమాల వేసి ఆయన మన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకొని, నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ్ సంఘం నాయకులు, కె ఈకుమార్ గౌడ్ ప్రెసిడెంట్ కాసాని మహేష్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీ ఈడిగ సురేష్ గౌడ్, కోశాధికారి, నాగ శేషన్న గౌడ్, గౌడ్ సంగం నాయకులు పండిందాం పాండు శంకర్ గౌడ్, జనార్దన్ గౌడ్, గౌడ్, గేవా ఈడిగ రామకృష్ణ గౌడ్, జలంధర్ గౌడ్, ఈడిగ గౌడ్, సంఘ నాయకులు గౌడు కులస్తులు పాల్గొన్నారు

# జగిత్యాల్ లొ సర్దార్ సర్వాయి పాపన్న జంక్షన్లో ఉత్సవాలకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్. మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డిహాజరు




**రాయికల్ పట్టణం.ఆగస్టు 18. ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలోని సర్దార్ సర్వాయి పాపన్న జక్షన్ లో ఇటీవల నూతనంగా నెలకొల్పిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఉత్సవాలు నిర్వహించిన జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ గారు,జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా చంద్రశేఖర్ గౌడ్ , %మీాజ% కాంటెస్టెంట్ అల్ఫోర్స్ నరేందర్ జగిత్యాల జిల్లా పట్టణ నాయకులు మరియు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈరోజు 375 వ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఒక గౌడ కులస్తులకు కాకుండా బడుగు బలహీన వర్గాల నేతగా చెప్పారు,అందరూ అయినను స్పూర్తిగా తీసుకొని ఎదగాలని సూచించారు, తదుపరి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మొదటిగా బెల్ట్ షాపులు మూసివేసినప్పుడే గౌడుల బ్రతుకులు బాగు పడతాయని అన్నారు. ఇందులో పాల్గొన్న తిరుపతి గౌడ్ నర్సయ్యా గౌడ్ ,కొత్తకొండ గంగాధర్ ,సత్యనారాయణ దుర్గపు రవీందర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ వివిధ మండల ప్రెసిడెంట్లు బొల్లాపల్లి శ్రీనివాస్ గౌడ్ శీలం రమేష్ గౌడ్ ముత్తుకూరీ ప్రసాద్ గౌడ్ బుర్ర తిరుపతి గౌడ్ చెట్లపెల్లి సత్యనారాయణ గౌడ్ ముద్దం సత్యనారాయణ గౌడ్ గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ మరియు గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శితో

# పలువురు అధికారులు భేటి




**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 18,(రిపబ్లిక్ న్యూస్):** భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి టి.కె.అనిల్ కుమార్, ఐ.ఎ.ఎస్ జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహానికి చేరుకున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి ఘన స్వాగతం పలికారు. అదనపు కార్యదర్శిని కలిసిన వారిలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ ఉన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో పురోగతి తీసుకురావాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 18,(రిపబ్లిక్ న్యూస్):** ఉపాధి హామీ పనుల్లో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉపాధి హామీ పథకం పనులు, హౌసింగ్, తదితర అంశాలపై డ్వామా పిడి, హౌసింగ్ పిడి, ఎంపీడీవోలు, ఏపీడిలు, ఏపీఎంలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిసిరోడ్స్, సిసిడ్రైన్స్, బిటి రోడ్ల పెండింగ్ ను వెనుకబడిన మండలాలు పూర్తి చేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్, పల్లెవనాలు, మునగ ప్లాంటేషన్ వేగంగా చేపట్టాలని, డైలీ లేబర్ బడ్జెట్, రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, జల్ సంజయ్ జన్ భాగీదరి పనులు, తదితర అంశాల్లో కేటాయించిన లక్ష్యానికన్నా పురోగతి తక్కువగా ఉందని, వెంటనే పురోగతి తీసుకువచ్చేందుకు మండల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ కింద చేపట్టిన పనులపై రోజువారీగా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు పురోగతి కనిపించేలా చూడాలన్నారు. ఉపాధి పనులను వేగవంతంగా పనులు చేపట్టి పెండింగ్ పూర్తి చేయాలని, ఇందులో నిర్లక్ష్యం వహించరాదన్నారు. హరిత ఆంధ్ర కార్యక్రమం కింద విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షాలు వస్తాయని, జిల్లాలో ఆయా శాఖల అధికారులు అటవీ అధికారులతో సమన్వయం చేసుకుని మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. హౌసింగ్ కింద జిల్లాకు కేటాయించిన ఇళ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతివారం ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, హౌసింగ్ పీడి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణి కుటుంబానికి ఎమ్మెల్యే తనయుడు ఆపన్న హస్తం




**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 18,( రిపబ్లిక్ న్యూస్)** కళ్యాణదుర్గం పట్టణంలో గత నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న శ్రావణి కుటుంబాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు అమిలినేని యస్వంత్, టీడీపీ సీనియర్ నాయకులు సోమవారం పరమార్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని తెలియజేశారు. చిన్నారి భవిష్యత్తుకు పూర్తి బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారికి చదువులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇతర అవసరాల కోసం రూ. 2 లక్షల రూపాయలను సుకన్య సమృద్ధి యోజన ద్వారా పోస్టాఫీస్ లో జమ చేసేందుకు చిన్నారి అవ్వ, తాతలకు అందజేశారు. శ్రావణికి జరిగిన విధంగా మరే మహిళకు జరగకూడదన్నారు. ఆమె ఆత్మహత్యకు కారకులైన వారికి శిక్ష పడేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

# త్వరలో పెనుకొండ లోని ఎన్ హెచ్ 44 బైపాస్ కు సర్వీస్ రోడ్ నిర్మాణం

## త్వరలో రోడ్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని తెలిపిన ఎన్ హెచ్ అధికారులు

## సర్వీస్ రోడ్డును అధికారులతో కలసి పరిశీలించిన మంత్రి సవితమ్మ




**శ్రీ సత్యసాయి ప్రతినిధి, ఆగస్టు 18,( రిపబ్లిక్ న్యూస్ ):** పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ 44 వ జాతీయ రహదారి సర్వీస్ రోడ్ త్వరలో పూర్తి చేస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు. సోమవారం ఎన్ హెచ్ అధికారులతో కలసి మంత్రి సవితమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ... నిత్యం రద్దీగా రాకపోకలు ఉండటంతో గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ సమస్యను పలుసార్లు కేంద్ర రవాణా శాఖ మంత్రులు నితిన్ గడ్కరికి విన్నపించామని తెలిపారు. ఈ ప్రాంతం చాలా రద్దీగా ప్రతి రోజు వందల సంఖ్యలో పుట్టపర్తి, కొత్తచెరువు, గోరంట్ల మండలాల నుంచి కియా పరిశ్రమకు వాహనాలు వస్తుంటాయని తెలియజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఇతర ప్రాంతాలకు ఈ రహదారి మీదుగా వెళ్తారని ఈ విషయమై కేంద్ర రవాణా శాఖ మంత్రులు గడ్కరికి తెలియచేయగా నిధులు మంజూరు చేశారన్నారు. కేంద్రమంత్రికి మంత్రి సవితమ్మ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు ఉపయోగించారా

## అధికారులు తనిఖీలు నిర్వహించి 48 గంటలలోపు నివేదిక అందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్




**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్):** యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు ఉపయోగించారా అనేది కనిపెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం నగరంలో కలెక్టరేట్ కార్యాలయంలోని రెవెన్యూ భవనంలో యూరియాపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ నెల వరకు 26,839 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, మొత్తం 29,527 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉండగా, 26,008 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించగా, ఇంకా 3,519 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. జిల్లాలో యూరియా వినియోగంపై డిఎస్ఓ, ఇండస్ట్రీస్, లేబర్, ఎక్సైజ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, డిటిసి, విజిలెన్స్ అండ్ ఫోర్స్మెంట్, పోలీస్, అగ్రికల్చర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా వ్యవసాయానికి కాకుండా వేరేదానికి ఉపయోగించారా అనేది కనిపెట్టాలని, ఇందుకు సంబంధించి ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా తనిఖీలు నిర్వహించి 48 గంటలలోపు నివేదిక అందించాలన్నారు. పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసుకుని ఎడి.బి.ఎల్.యు యూనిట్లను తనిఖీలు చేయాలన్నారు. పరిశ్రమ, కార్మిక విభాగాలు మరియు కాలుష్య బోర్డుతో సమన్వయం చేసుకుని ప్లైవుడ్ , రెసిన్ యూనిట్ల తనిఖీలు చేయాలని, పరిశ్రమ, కార్మిక విభాగాలు మరియు కాలుష్య బోర్డుతో సమన్వయం చేసుకుని పెయింట్స్, వార్నిష్ యూనిట్ల తనిఖీలు చేయాలని ఆదేశించారు. తనిఖీలు నిర్వహించడానికి మండల స్థాయిలో రెవెన్యూ (తహశీల్దార్), వ్యవసాయం (ఎంఏఓ), పౌర సరఫరాలు (డిప్యూటీ తహసీల్దార్) మరియు పోలీసులు (సబ్ ఇన్స్పెక్టర్)లతో కూడిన బృందాలను ఏర్పాటు చేయాలని, అధికారులు తనిఖీలకు వెళ్లేటప్పుడు వారిని తీసుకుని వెళ్లాలన్నారు. యాదృచ్ఛికంగా తనిఖీలను నిర్వహించాలన్నారు. సరిహద్దు రాష్ట్రాలకు సబ్సిడీ యూరియాను, ఎరువులను అనధికారికంగా తరలింపును నిరోధించడానికి విజిలెన్స్, రవాణా, పోలీసు శాఖల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంత యూరియా కేటాయించారు, ఎంత పంపిణీ చేశారు, తదితర వివరాలకు సంబంధించిన నివేదిక అందించాలన్నారు. ఎరువుల నియంత్రణ చట్టం – 1985లో క్లాజ్–25 ప్రకారం వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు సబ్సిడీ ఎరువులు ఉపయోగించరాదన్నారు. అలా ఎవరైనా ఉపయోగిస్తే జరిమానా లేదా జైలు శిక్ష లేదా రెండూ విధించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్ మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జునుడు, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, లేబర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ తో జీవితాలు నాశనం చేసుకోవద్దు

## ర్యాగింగ్ ఓ రాక్షస క్రీడ

## సీనియర్ సివిల్ జడ్జ్ వి రాజశేఖర్





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్):** మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా ఆధ్వర్యంలో సోమవారం 2022,2023 వ బ్యాచ్ మేడికోలకు ర్యాగింగ్ నిరోధక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ పిలుపు మేరకుఈ నెల 12 నుంచి మొదలైన అవేర్ నెస్ కార్యక్రమాలు సోమవారం వరకు వారం రోజులు యాంటీ ర్యాగింగ్ అవేర్ నెస్ వీక్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జ్ వి.రాజశేఖర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ లు హాజరయ్యారు. అనంతరం వారు వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... ర్యాగింగ్ ఓ పెను భూతమని, ర్యాగింగ్ జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలియజేశారు. బంగారం లాంటి డాక్టర్ వృత్తికి న్యాయం చేసేలా జూనియర్లతో స్నేహభావంగా మెలగాలని, వారికి ఎలాంటి ఒత్తిళ్లను కలిగించవద్దని పిలుపునిచ్చారు. ర్యాగింగ్ కేసుతో బుక్ అయ్యి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు.
అనంతరం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ... మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ జోలికి ఎవరు పాల్పడకుండా యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్ ను ఏర్పాటుచేసి నిత్యం హాస్టళ్లు, కళాశాలలు, ఆసుపత్రులలో పర్యవేక్షణ చేస్తున్నామని తెలియజేశారు. ఎవరైనా ర్యాగింగ్ కి పాల్పడితే శిక్షలు తప్పవని తెలిపారు. అనంతరం ఎలాంటి చర్యలు చేస్తే ఎలాంటి శిక్షలు ఉంటాయని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో యాంటీ రేగింగ్ అవేర్ నెస్ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వైద్య విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మెడల్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ ఆచార్య డాక్టర్ శంకర్, ఆచార్య డాక్టర్ మధుసూదన్, సీనియర్ డాక్టర్లు డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, డాక్టర్ సరళ, డాక్టర్ దుర్గ, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ పద్మ శ్రావణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

## జిల్లా కలెక్టర్ ను కోరిన యం.యం.డి.ఇమామ్




**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు18,(రిపబ్లిక్ న్యూస్)** వజ్రకరూరు మండలం పొట్టిపాడు గ్రామంలోని స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ రెవిన్యూ భవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐ ఏ ఎస్ కు యం.యం.డి.ఇమామ్ వినతిపత్రం అందజేశారు. పొట్టిపాడు గ్రామంలో శ్మశాన వాటిక లేక ముస్లింలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. ఎవరైనా మరణిస్తే ఖననం చేయాల్సి వస్తే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వంక నీటి ప్రవాహం దాటుకొని మృత దేహాన్ని మోసుకొంటూ తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులకు తెలియజేసి విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. ముస్లింలు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని ప్రభుత్వ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యం.యం.డి.ఇమామ్ ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఐ.ఏ.ఎస్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ మండల తహసిల్దార్ తో మాట్లాడి ముస్లిం స్మశాన వాటికకు స్థల సమస్యను పరిష్కరించే దిశగా చూస్తామని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించడం పై గ్రామస్తులతో ఎంఎండి ఇమామ్ కలసి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్మశాన వాటిక విషయం సోషల్ మీడియా లో వైరల్ అవుతున్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారంటూ మండల తహసిల్దార్ తో యం.యం.డి.ఇమామ్ చారావణిలో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ .. పొట్టి పాడు గ్రామ ముస్లింలు ఎదుర్కొంటున్న ముస్లిం శ్మశాన వాటిక స్థల సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు వెంటనే చర్యలు చేపడుతూ ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సిద్దయ్య, శేఖన్న మహమ్మద్ రఫీ, మహమ్మద్ రఫీ, సుభాన్, ఫక్రుద్దీన్, కుళ్లాయి స్వామి, లాలు సాహెబ్, వన్నూరు సాహెబ్, బాబయ్య, శేక్షావలి, దాదావలి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వరసిద్ధి వినాయక మండపం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 18,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని నాలుగవ రోడ్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర బోర్ వెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వరసిద్ధి వినాయక భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. వినాయక ఉత్సవాన్ని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుగుతుందని తెలియజేశారు. అనంతరం బోర్ వెల్స్ అసోసియేషన్ వారు వినాయక ఉత్సవ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. అనంతరం సప్తగిరి సర్కిల్ వినాయక ఉత్సవ తర్వాత నాల్గవ రోడ్ లోని వినాయక ఉత్సవ పండుగ కనువిందుగా ఉంటుందన్నారు. 47 డివిజన్ ప్రజలందరూ వినాయకుని కృపకు పాత్రులు కావాలని తెలియజేశారు. పూజ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దలవాయి మారెప్ప,వైస్ ప్రెసిడెంట్ దలవాయి వెంకటనారాయణ, సెక్రెటరీ కదిరప్ప, వెంకటేశు, రాజా, బాలంకన రాము, అనంతయ్య, డిష్ వెంకటేష్, వడ్డెర కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో కుండ పోత వర్షం

**- వాగులు వంకల వద్ద జాగ్రత్తగా ఉండాలన్న మహానంది ఎస్ఐ - పాలేరు వాగు వద్ద నీటి ఉధృతిని పరిశీలించిన పోలీసులు**



**మహానంది, ఆగస్టు 18,( రిపబ్లిక్ న్యూస్):** మహానంది మండలంలో సోమవారం ఉదయం నుంచి కుండ పోత వర్షం కురిసింది. మహానంది పుణ్యక్షేత్రం పరిసరాలతో పాటు సమీప గ్రామాల్లో వర్షం కురవడంతో భక్తులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గోపవరం గ్రామం లోని ఎస్సీ కాలనీ లోకి వర్షపు నీరు చేరుతుండడంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కాలనీలోకి వస్తున్న వర్షపు నీటిని బయటికి తరలించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కాశన్న అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు పలు గ్రామాల్లోని లోతట్టు కాలనీలో నివాసం ఉంటున్న వారు భయాందోళన చెందుతున్నారు. తుఫాను ప్రభావంతో ఇప్పటికే వరుసగా కురుస్తున్న వర్షాలతో వరి, పసుపు, అరటి తదితర పంటల్లో వర్షపు నీరు నిలువ ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ్మడపల్లె ఇంజవాని చెరువు వద్ద అలుగులు దాటి నీరు ప్రవహిస్తుంది. మహానంది నుంచి గాజులపల్లె వెళ్లే మార్గంలో పాలేరు వాగు వద్ద మహానంది ఎస్సై



రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగులు, వంకలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్తవారు ఎవరైనా వస్తే నీటి ఉధృతిని చూసి జాగ్రత్త వహించాలన్నారు.

# తమ్మడపల్లె కాశీవిశ్వేశ్వర ఆలయ జీర్ణోద్ధరణ పనులు ప్రారంభం









**మహానంది, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది దేవస్థానానికి దత్తత దేవాలయమైన తమ్మడపల్లెలోని శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులు సోమవారం ప్రారంభించారు. మహానంది ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపెద్దలు, గ్రామస్తుల సమక్షంలో పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. వేదపండితులు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు, అర్చకులు ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, అభిషేకం చేసి గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేపట్టారు. కాశీవిశ్వేశ్వరస్వామి, ఆంజనేయ స్వామి వార్ల మూలమూర్తుల నుంచి కళశాలను తీసి ప్రత్యేక కలశంలో కళావాహన నిర్వహించి బాలాలయం చేపట్టారు. పూజా కార్యక్రమంలో జడ్పీటీసీ మహేశ్వర రెడ్డి, సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, మాజీ చైర్మన్ కొమ్మా మహేశ్వర రెడ్డి, ఏఈఓ ఎరమల మధు, ఇన్చార్జ్ సూపరింటెండెంట్ పి. సుబ్బారెడ్డి, నాయకులు జనార్దన్ రెడ్డి, నాగేశ్వర రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అసైన్డ్ భూమిని పేదలకు పంపిణీ చేయాలి

**- ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన చెగ్యాం గ్రామస్తులు**

**జగిత్యాల జిల్లాప్రతినిధి, ఆగస్టు 18( రిపబ్లిక్ న్యూస్)** పేద ప్రజలందరూ చదును చేసుకున్న ప్రభుత్వ అసైన్డ్ భూమి కి శాశ్వత పట్టాలిప్పించాలని కోరుతూ జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలంలోని చెగ్యాం గ్రామస్తులు సోమవారం ప్రజావాణి ద్వారా కలెక్టర్ కు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ రామిల్ల లావణ్య-సనిల్ గ్రామస్తులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ తమ గ్రామంలోని ప్రభుత్వ అసైన్డ్ భూమిని దళిత, బడుగు బలహీన వర్గాలు, పేద కుటుంబాలకు చెందిన వారందరం ఏకాభిప్రాయంతో ఒక్కొక్కరికి 10 గుంటలు, కొందరికి 20 గుంటలు చొప్పున చదును చేసి, సాగు చేసుకుంటున్నాం. ఇట్టి అసైన్డ్ భూమిని మాకు పట్టాలు ఇప్పించాలని అప్పటి రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కోరగా, స్పందించిన మంత్రి వెంటనే పేదలందరూ చదును చేసుకున్న అసైన్డ్ భూమికి పట్టాలివ్వాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి, పట్టా పత్రాలు సిద్ధం చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు గ్రామంలో పరిశీలించి పట్టా పత్రాలను



పంపిణీకి సిద్ధం చేయగా, అప్పుడే ఎన్నికల కోడ్ రావడంతో పట్టాల పంపిణీ నిలిచిపోయింది. ఇట్టి విషయాన్ని ప్రస్తుత ధర్మపురి ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా చెగ్యాం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లగా, తాను గెలిచిన వెంటనే పేదలందరికీ పట్టాలిప్పిస్తానని హామీ ఇచ్చారు. లక్ష్మణ్ కుమార్ గెలిచి, మంత్రి అయ్యాక పేద



ప్రజలకు ఆయనను కలిసేందుకు వీలు లేకుండా పోయింది. "దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుపడ్డ " చందంగా చెగ్యాం గ్రామ కాంగ్రెస్ నాయకులు మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి ఈ విషయం చేరకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పందించి మాపై దయతలచి పేద ప్రజలందరూ చదును చేసుకున్న భూమికి పట్టాలిప్పించాలని చెగ్యాం గ్రామస్తులు కోరుతున్నారు.

# కూటమి విజయానికి పాటుపడిన వారికి సముచిత స్థానం

**నెట్టెం శ్రీ రఘురామ్, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**









**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు ఆగస్టు18 (రిపబ్లిక్ న్యూస్)** పెనుగంచిప్రోలు మండలం, ముండ్లపాడు గ్రామంలో పి.ఎ.సి.ఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కమిటీ సభ్యులను అభినందించారు

పదవులు పొందిన వారు బాధ్యతగా వ్యవహరించాలి

పెనుగంచిప్రోలు మండలం, ముళ్ళపాడు గ్రామంలో పీ.ఏ.సీ.ఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. కమిటీ చైర్మన్‌గా ఉమ్మనేని పుల్లారావు, డైరెక్టర్లుగా ఏసుపోగు బ్రహ్మం, దేవరకొండ ఆదిలక్ష్మి బాధ్యతలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు చెప్పి, అభినందించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగానికి ప్రాముఖ్యత ఇస్తోందని అన్నారు. నియోజకవర్గంలో రైతాంగ సంక్షేమానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పదవులను అలంకారప్రాయంగా చూడవద్దని, బాధ్యతాయుతం గా ఉంటూ అందరినీ కలుపుకు పోతూ ప్రజల మంచి కోసం పని చేయాలని సూచించారు.

అందరం కలిసి ముందుకు సాగుతూ నియోజకవర్గ అభివృద్ధిని సాధించుకుందా మని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, వడ్లమూడి రాంబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేగినేటి గోపాలకృష్ణ, %ణజ% చైర్మన్ ఏలూరు గోపాలరావు వివిధ గ్రామాల %ూాజూ% అధ్యక్షులు తొండపు జగన్మోహనరావు (లింగాల), ముల్లంగి రామకృష్ణారెడ్డి (పోచంపల్లి), కట్ట వెంకట నరసింహారావు (గౌరవరం), కర్ల వెంకటనారాయణ (పెనుగంచిప్రోలు), ధూళిపాళ్ల లక్ష్మణరావు (జగ్గయ్యపేట)(%ూాజూ%), యానాల గోపీచంద్ (అనుమంచిపల్లి) (%ఖఖీజూ%), బోళ్ళీడి అప్పారావు (బండిపాలెం), పెంటేల శ్రీనివాసరావు (డబ్బాకుపల్లి), వేముల వెంకటేశ్వరరావు (తోట చర్ల), చెరుకూరు సాంబశివరావు (తొర్రగుడిపాడు) నీటి సంఘం అధ్యక్షులు గుత్తా హనుమంత రావు, కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయ మాజీ డైరెక్టర్ చంద్రుపట్ల లక్ష్మీనరసింహారావు, ఉమ్మనేని నరసింహారావు మాజీ సొసైటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ నలజాల నరసింహారావు, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ గ్రామాల పిఎసిఎస్ అధ్యక్షులను నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ముళ్లపాడు పిఎసిఎస్ అధ్యక్షులు ఉమ్మనేని పుల్లారావు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయక మండపం నిర్మాణానికి భూమిపూజ చేసిన మేయర్ వసీం



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని వినాయక్ చౌక్ లో ఏర్పాటు చేయనున్న వినాయక మండపం నిర్మాణానికి ఉత్సవ కమిటీ అధ్యక్షులు,నగర మేయర్ మహమ్మద్ వసీం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 43 ఏళ్లుగా నగరంలో వినాయక చౌక్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. పిల్లలు, పెద్దలు అందరూ ఇష్టంగ,భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ వినాయక చవితి అన్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్ రెడ్డి,నాగన్న, ప్రధాన కార్యదర్శి ప్రమోద్ స్వామి, కార్యదర్శులు లలిత్ కుమార్,కె.శ్రీనివాసులు,మల్లికొండ శ్రీనివాసులు,కోశాధికారి వేణుగోపాల్, కార్పొరేటర్ కమల్ భూషణ్ లతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# మహానంది కానిస్టేబుల్ ను అభినందించిన హెూంమంత్రి

**మహానంది, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్):** మహానందీశ్వర స్వామి దర్శనానికి వచ్చిన బీజాపూర్ పట్టణానికి చెందిన రాజు కుటుంబ సభ్యులు తమ చిన్నారిని కారులో వదిలేసి వెళ్లడంతో రక్షించిన కానిస్టేబుల్ డి. చంద్రశేఖర్ ను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అభినందించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ప్రశంసిస్తూ పోస్ట్ చేశారు. హెూమ్ మంత్రితో పాటు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఏఎస్పీ మందా జావళి, ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి ప్రశంసించారు.

# హెల్మెట్ దారణలో ప్రజల భాగస్వామ్యము



నంద్యాల క్రైం, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్): ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా నేతృత్వంలో నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్లో హెల్మెట్ ఉపయోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలను ప్రజల సహకారంతో, ప్రజలే ఇతరులకు వివరించే విధంగా వినూత్నంగా నిర్వహించారు. ఈ విధానం ద్వారా అవగాహన మరింత బలంగా, ప్రభావవంతంగా ప్రజల్లోకి చొచ్చుకెళ్లే అవకాశం కలిగింది. హెల్మెట్ ధారణ అనేది ఒక సాధారణ భద్రతా నియమం మాత్రమే కాకుండా, ప్రాణాలను కాపాడే అతి ముఖ్యమైన చర్య అని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తగిన విధంగా హెల్మెట్ ధరించి, తమ ప్రాణాలను రక్షించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు."హెల్మెట్ ఒక ప్రాణాన్ని కాపాడుతుందిబీ ఆ ప్రాణం వెనక ఓ కుటుంబం ఉంటుందన్న బాధ్యతతో ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి." ఇది ప్రజలకు భావోద్వేగపూరితంగా, సమాజపట్ల బాధ్యతను గుర్తు చేసేలా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, స్థానికులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొని విశేషంగా సందేశాన్ని వ్యాప్తి చేశారు.


# మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్

**- జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 ( రిపబ్లిక్ న్యూస్ )** నిజాం నిరంకుశ పాలనకు, మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం పాటుపడిన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వాయి పాపన్న వీరోచిత పోరాటంతో మొఘల్ సామ్రాజ్యాన్ని కూలదోసి గోల్కొండ కోటపై జెండాను ఎగరవేసి బహుజనులకు రాజ్యాధికారం కావాలని రాజకీయ నాంది పలికారన్నారు. ప్రతి ఏటా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు మధు సూ ధన్, శ్రీనివాస్, జిల్లా బీసి అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మూడు సంవత్సరాల నుండి పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వికలాంగుడు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్ద మండలంలోని శేరి ధామర్ గిద్దకు చెందిన తులేర్ రాజు (48) గత మూడు సంవత్సరాలుగా నడవలేని స్థితిలో ఉన్నాడు. గాంధీ ఆసుపత్రిలో సెప్టిక్ కారణంగా తొడ వరకు కాలు తొలగించబడింది. ఎన్నిసార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా పెన్షన్ మంజూరు కాలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

# సర్పంచ్ కస్తాల పున్నమ్మ అల్లుడు కోపూరి వీరబాబు భౌతికకాయానికి నివాళులర్పించిన మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు (రిపబ్లిక్ న్యూస్)** చందర్లపాడు గ్రామ సర్పంచ్ కస్తాల పున్నమ్మ అల్లుడు కోపూరి వీరబాబు ఆత్మహత్య చేసుకొని మరణించారు.సమాచారం తెలుసుకున్న నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి బౌతిక కాయానికి నివాళు లర్పించారు. అనంతరం సర్పంచ్ పున్నమ్మను పరామర్శించి, ధైర్యం చెప్పి ఓదార్చారు.

# ఏకాంబరి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న నేతలు





**బషీరాబాద్ ఆగస్టు 18 (రిపబ్లిక్ న్యూస్)ం** శ్రావణ సోమవారం సందర్భంగా బషీరాబాద్ మండలం నీళ్లపల్లిలోని శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి వారిని పలువురు రాజకీయ నాయకులు దర్శించుకున్నారు.అలాగే జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు . తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మరియు మాజీ మంత్రి ప్రభుత్వ వీప్ మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి ఏకాంబరి రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నేతలకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. నాయకులు రామలింగేశ్వరుని దర్శించుకొని పవిత్ర శ్రవణ మాసం ముగించుకున్న భక్తులకు ఆ రామలింగేశ్వర స్వామి ఎల్లప్పుడు చల్లగా సుడాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పలువురు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, అజయ్ ప్రసాద్ కరణం పురుషోత్తం రావు, నర్సింలు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఇటిక్యాలలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**రాయికల్ రురల్ ఆగస్టు 18 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో మొట్టమొదటి బహుజన వీరుడు'సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా జరిపారు మొట్టమొదటి బహుజన వీరుడని, నాటి పాలకుల నిరంకుశ పాలనపై యుద్ధం చేసిన యోధుడని రాయికల్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఉత్కం సాయ గౌడ్ అన్నారు. సోమవారం ఇటిక్యాలలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాపన్న గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఈ కార్య క్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఎక్కడుండాలి...!!

**వర్షానికి కూలిన ఇల్లు...**
**తప్పిన ప్రమాదం...**
**కళ్లు లేని భర్త పెన్షన్ తో జీవనం...**
**పునరావాసం కల్పించండి.**
**కళ్ళు లేని భర్త భార్య ఆవేదన ..**
**వికారాబాద్ జిల్లా యాలాల మండలం గ్రామ పంచాయితీ లో ఇది పరిస్థితి...**






**యాలాల ఆగస్టు 18 (రిపబ్లిక్ న్యూస్)**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఇల్లు పై కప్పు కూలి దంపతులకు ఇద్దరికి ప్రమాదం తప్పింది. అసలే ఇల్లు లేక వేరే ఇంట్లో ఉంటున్న వారికి ఇల్లు కూలిపోవడం తో రోడ్డున పడ్డారు. ఆ దంపతులీద్దరు అందులో భర్త గుడ్డివాడు,భర్త పెన్షన్ డబ్బులతో జీవనం సాగిస్తున్న దంపతులీద్దరు ఇప్పుడు ఎక్కడ ఉండాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషాదమైనా సంఘటన వికారాబాద్ జిల్లా యాలాల కేంద్ర పరిధి లో చోటు చేసుకుంది.వివరాల్లో కెళ్తే...వికారాబాద్ జిల్లా యాలాల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన గోవిందరావు పేట లో నజీర్ ,పకురా బేగం దంపతులు,నజీర్ కు పుట్టుక తో కంటి చూపు కోల్పోయాడు.అయితే గోవిందరావు పేటకు చెందిన మొయిజ్ అనే ఇంట్లో గత కొన్ని సంవత్సరాలు గా అద్దెకు ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నుంచి భర్త కు వచ్చే పెన్షన్ ద్వారా జీవనము కొనసాగిస్తూన్న వీరికి ఈ వర్షాల వాళ్ళ ఇల్లు కూలి రోడ్డు పై కి వచ్చారు. కురుస్తున్న వర్షానికి ఇంటి పై కప్పు పూర్తిగా కూలిపోయింది. నిద్రిస్తున్న వీరు ఒక్కసారిగా భయపడి బయటకు వచ్చారు. దీంతో ప్రమాదం తప్పింది. ఇప్పుడు వారు ఎక్కడ ఉండాలో అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో ఉన్న కొంత మంది మస్జిద్ లో చోటు కల్పించారు....భార్య భర్త లు తామేక్కడ ఉండాలో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ, తమకు పునరావాసం కల్పించాలనీ దాతలను , ప్రభుత్వం ను కోరుతున్నారు.





# రాయికల్ పట్టణంలో పలువురిని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**రాయికల్ ఆగస్టు 18. ( రిపబ్లిక్ న్యూస్)** రాయికల్ పట్టణంలోని ప్రముఖ వ్యాపార వేత్త కూరల ప్రభాకర్ రాయికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రమేస్ లకు గుండె ఆపరేషన్ స్టంట్లు పడడంతో వారిని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరిమర్శించారు సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన గన్నవరం ప్రభాకర్ తమ్ముడు ప్రముఖ మెడికల్ షాప్ అధినేత గన్నవరం సా%శీ%తమూర్తి కొన్ని రోజుల నుండి పక్షవాతంతో బాధపడుతూ ఉన్న అతని కూడా మ్మెల్యే సంజయ్ పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన వెంట గన్నవరం ప్రభాకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు సింగల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి ఇటిక్యాల మాజీ సర్పంచ్ మరి పెల్లి నారాయణ గౌడ్ పల్లికొండ గంగాధర్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ మహేంద్ర బాబు చర్ల కొండాపూర్ మాజీ సర్పంచ్ అల్లకొండ సుదర్శన్ కార్యక్రమం తదితరులు ఉన్నారు ఇలా ఉండగా జీవన్ రెడ్డి వర్గీయులను పరమర్శించడం శుభ పరిణమాము అని రాజకీయ విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రెండు వర్గాలు కలిస్తే జగిత్యాల్ నియోజకవర్గం ఎదురులేని కాంగ్రెస్ అవుతుందని అభివృద్ధి కూడా జరుగుద్దని రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నారు

# నీలకంఠెశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

## స్వామివారిని దర్శించుకున్న నాయకులు




**యాలాల. ఆగస్టు 18(రిపబ్లిక్ న్యూస్)**పవిత్ర శ్రావణమాసం సందర్భంగా ఆఖరి సోమవారం సందర్భంగా యాలాల మండలం యాలాల కేంద్రం లో లోని శ్రీ నీలకంఠెశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా సోమవారం భక్తులు గ్రామస్తులు పుర వీధుల గుండా నీలకంఠేశ్వర స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు. గ్రామ సమీపంలోని కక్రవేణి నది నుండి గంగా జలం తీసుకుని వచ్చి స్వామివారికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఊరేగింపు భక్తి కీర్తనలతో మారింది. అనంతరం గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఉపవాస దీక్షలు విరమించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక నేతలు మాజీ ఎంపిపి బాలేశ్వర్ గుప్తా, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దలు ప్రముఖలు పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమంలో రాపోల్ రాములు, నాగారం పాండు, ఉప్పరి యాదయ్య , రాములు, ఆవలి బాలు, బల్ రామ్, నరేందర్, సతీష్, అచ్చుగట్ల బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు, వినాయక చవితి ఉత్సవాలో జాగ్రత్తలు పాటించండి

## విద్యుత్ అధికారులు సమస్యలు పరిష్కరించండి -కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గాజుల మాధవి

**తాండూరు ఆగస్టు 18 (రిపబ్లిక్ న్యూస్)**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని, అలాగే చిన్నపాటి విద్యుత్ సమస్యలను కూడా అధికారులు పరిష్కారం చేయాలని తాండూరు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గాజుల మాధవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..
ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇటీవల కృష్ణాష్టమి వేడుకల్లో చిన్న పాటి విద్యుత్ సమస్య కారణంగా హైదరాబాదులో ఐదు మంది మృతిచెందిన సంఘటన పై విషాదం వ్యక్తం చేశారు. ఇలాంటి



సంఘటనలు మనవద్ద పునరావృతం కాకుండా విద్యుత్ అధికారులు చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు వర్షాలు కురుస్తు, మరో వినాయక చవితి పండగ ఉత్సవాలు ఉన్నందువల్ల మండపాలు ఏర్పాటు చేసే వారు కూడా జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యుత్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కారం చేసి, సమస్యలు ఉన్నచోటను ప్రత్యేకంగా గుర్తించాలని అన్నారు. మరోవైపు సమస్యలు ఏవైనా ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధికారులతో పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు.

# గోదారమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 18 (రిపబ్లిక్ న్యూస్)** ఉత్తర తెలంగాణ ప్రాంతానికి వర ప్రధాయిని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సోమవారం గోదారమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎగువన మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడం వల్ల గోదావరి నది ఉధృత ప్రవాహంతో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. దీంతో వరద గేట్లు ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి వదిలారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పోచంపాడు లోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వద్ద గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మెట్పెల్లి, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, హాఫీజ్, శ్రీనివాస్, కొమిరెడ్డి లింగారెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు పాలకమండలి సభ్యులకు దరఖాస్తులు స్వీకరణ



**పుంగనూరు ప్రతినిధి 18 ఆగస్టు, రిపబ్లిక్ న్యూస్**
మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం పాలకమండల సభ్యులుగా ధరఖాస్తులు కోరడంతో దేవాదాయ, దర్మాదాయ శాఖ వారు ప్రముఖ దేవస్థానాల పాలక మండల ఏర్పాటుకు నోటిఫికేషన్ ఇచ్చారు.నోటిఫికేషన్ ఇచ్చిన ఇరవై రోజులలో పాలక మండలి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.దేవస్థానం వార్షిక ఆదాయాన్ని అనుసరించి పాలక మండలి సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు. బోయకొండ గంగమ్మ దేవస్థానం కు 13 సభ్యులు నియమించడం జరుగుతుంది.బోయకొండ గంగమ్మ దేవస్థానం సభ్యులుగా చౌడేపల్లి మండలం, శెట్టిపేట గ్రామపంచాయతీ కి చెందిన ఎర్రగాని పల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాదిరాజు లక్ష్మణరాజు (పతిరాజు)ధరఖాస్తు చేశారు.ఈయనతో పాటుగా చౌడేపల్లి మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షులు కడియాల మనోహర్ మరియు ఇంకో ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి మరియు ఉప కమీషనర్ ఏకాంబరం మాట్లాడుతూ పాలక మండలి కొరకు మొత్తం ఎనిమిది ధరఖాస్తులు వచ్చాయని, ఆయన తెలిపారు.

# భారీ వర్షాలకు వర్షాలకు కూలిపోయిన రెండు ఇండ్లు

## నివాసితులకు తృటిలో తప్పిన ప్రమాదం




**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 18 (రిపబ్లిక్ న్యూస్)** గత కొద్దిరోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కోరుట్ల పట్టణంలోని బెండపల్లి 30,వ వార్డులో సోమవారం రెండు ఇండ్లు కూలిపోయాయి. ఇంటి యజమానులు అప్రమత్తంగా ఉండడం వలన వారికి ప్రమాదం తప్పింది, పట్టణంలోని బెండపల్లి పెద్ద పైప్ ఏరియా ప్రాంతానికి చెందిన దివ్యాంగుడు ఎండి అమిరుద్దీన్, ఆటోడ్రైవర్ ఎండి లతీఫ్ లకు చెందిన రెండు ఇండ్లు కురుస్తున్న భారీ వర్షాలు వలన సోమవారం తెల్లవారుజామున 04 గంటల సమయంలో కూలిపోయాయని అడ్వకేట్, సామాజిక కార్యకర్త మహమ్మద్ ఫసిఉద్దీన్ తెలిపారు. వెంటనే స్పందించిన ఆయన విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి వారి చేత విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఇండ్లు ఇల్లు కూలిపోయినప్పుడు ఇంట్లో కుటుంబ సభ్యులు, పిల్లలు, పెద్దలు అందరూ ఇంట్లోనే ఉన్నారని, వెంటనే అప్రమత్తం అవ్వడంతో ప్రాణాపాయం తప్పిందని ఇంటి యజమానులు తెలిపారు. ఈ విషయాన్ని కోరుట్ల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, తాహాసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లకు తెలియజేస్తూ ప్రమాద స్థలాని పరిశీలించి, బాధితులను ఆదుకోవాలని, వారికి ఇందిరమ్మ హౌసింగ్ స్కీం లో ఇల్లు నిర్మించుకోవడానికి లోన్ మంజూరు చేయాలని అడ్వకేట్, సామాజిక కార్యకర్త మహమ్మద్ ఫసియుద్దీన్, కోరుట్ల ముస్లిం వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ చాంద్ పాషాలు డిమాండ్ చేశారు.

# శ్రీగంధం దోపిడీ దారులని పట్టుకున్న గుడిపల్లి పోలీస్ సిబ్బంది

**కుప్పం రిపబ్లిక్ న్యూస్,ఆగస్టు 18**

చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మనికంఠ చందోలు గారి ఆదేశాల మేరకు, కుప్పం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ పార్థసారథి గారి పర్యవేక్షణలో, కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ జె. మల్లేష్ యాదవ్ గారి సూచనల మేరకు గుడుపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ శ్రీ డి. శ్రీనివాసులు మరియు సిబ్బంది నిన్నటి దినము రాత్రి గుడుపల్లి లోని జడ్పీ హైస్కూల్ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో నలుగురు అంతర్రాష్ట్ర శ్రీగందం స్మగ్లర్లు అరెస్ట్.






**ముద్దాయిల వివరాలు :-**

1. సి. గోవిందరాజు, వయస్సు 26సం., తండ్రి పేరు: చిన్నరాజ్, కులం: యానాది (ఎస్టి), వృత్తి: కూలీ, పన్నంగట్టిఏరి గ్రామం, నాకినేరి పోస్టు, అంబూరు తాలుకా, తిరుపత్తూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం.
2. సి. తిరుపతి, వయస్సు 29 సం., తండ్రి పేరు: చిన్నరాజ్, కులం: యానాది (ఎస్టి), వృత్తి: కూలీ, పన్నంగట్టిపరి గ్రామం, నాకినేరి పోస్టు, అంబూరు తాలుకా, తిరుపత్తూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం.
3. కె. రామలింగం, వయస్సు 31 సం., తండ్రి పేరు: జి. కుట్టి, కులం: యానాది (ఎస్టీ), వృత్తి: కూలీ, మేట్ కనియూర్ గ్రామం, నిలావూర్ పోస్టు, తిరుపత్తూరు తాలుకా %ట% జిల్లా, తమిళనాడు రాష్ట్రం,
4. . శివశక్తి, వయస్సు 22సం., తండ్రి పేరు: చిన్నతంబి, కులం: యానాది కులం, వృత్తి: కూలీ, వేపూరు గ్రామం, మిట్టపల్లి పంచాయతీ, మాడికుప్పం మండలం, తమిళనాడు రాష్ట్రం, వీరి వద్ద నుండీ చట్ట వ్యతిరేఖముగా, గుదివంక సమీపములో గల అటవీ ప్రాంతములో దొంగతనముగా కోసి అక్రమముగా తరలిస్తున్న సుమారు 19,500/- రూపాయిల మతింపు చేయు 6 కేజి ల శ్రీగంధం దుంగలను, 1,25,000/- రూపాయిలు మతింపు చేయు రెండు మోటారు సైకిళ్ళను, శ్రీగంధము చెట్లను కోయడానికి ఉపయోగించే రెండు రంపపు బ్లేడ్ లను, ఒక మచ్చుకత్తి ని స్వాధీనము చేసుకొన్నారు.

## నూతన లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్
# కార్యవర్గ సభ్యులు ఎన్నిక...









**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 18**

లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ అడ్వైజర్ మహేష్ అంబ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లైనస్టిక్ ఇయర్ 2025-2026 గాను ప్రెసిడెంట్ సుదర్శన్ , కార్యదర్శి శివ తేవర్, కోశాధికారి లెనిన్ బాబు , 1 వ వైస్ ప్రెసిడెంట్ సెల్వం , 2 వ వైస్ ప్రెసిడెంట్ శిరీష లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనిని డిస్ట్రిక్ట్ గవర్నర్ అశ్వత్ నారాయణ ఆమోదించినట్లు తెలిపారు.



## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలంటూ
# జిఎంఆర్ టీం వినతిపత్రం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల గైరాన్ తండాకు చెందిన కిషన్ నాయక్ అనే నిరుపేద కుటుంబానికి ఇల్లు లేకపోవడంతో పూరి గుడిసెలో నివసిస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన జిఎంఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు అనుముల తుకారం ఉమా సింగ్ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిఎంఆర్ టీం సభ్యులు మాట్లాడుతూ %-% కిషన్ నాయక్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నందునవారికి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సురక్షితమైన నివాసం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## మహారాష్ట్ర వరదలో గల్లంతైన
# జగిత్యాల జిల్లా వాసులు?

**రాయికల్ పట్టణం. ఆగస్టు 18.( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లాకు చెందిన వ్యక్తులుమహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడంతో వరదలు ముంచెత్తాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఆర్ నగర్ కు చెందిన నలుగురితో పాటు మహారాష్ట్రకు చెందిన కారు డ్రైవర్ ఆదివారం అర్ధరాత్రి మహారాష్ట్రలోని ఉద్గిర్ వద్ద వరద ప్రవాహంలో గల్లంతయ్యారు. వరదలో కొట్టుకుపోయిన వారిలో షేక్ అఫ్రీన్ తన భర్త సలీం కు ఫోన్ చేసి వరద ప్రవాహంలో కొట్టుకుపోతు న్నామని, పిల్లల్ని మంచిగా చూసుకోవాలని రోధిస్తూ చెప్పిందని, తర్వాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని స్థానికులు తెలిపారు. వీరంతా బోధన్ కు సుమారు 150 కిలో మీటర్ల దూరంలోని ఓ బాబా వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. గల్లంతైన వారిలో అఫ్రీనా తో పాటు హసీనా, సమీనా, ఆఫ్రీన్, అబ్బు అనే యువకుడు, మహారాష్ట్ర కు చెందిన కారు డ్రైవర్ ఉన్నారు. వీరిలో అబ్బు వరద నీటి ప్రవాహం నుండి ప్రాణాలతో బయటపడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినట్టు సమాచారం. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కుప్పం కొత్తపేట తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో
# రెస్కో చైర్మన్ ప్రతాప్ కు ఘనంగా,సన్మానం



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 18:**



కుప్పంలో నూతనంగా నియమితులైన రెస్కో చైర్మన్ ప్రతాప్ కు కొత్తపేటలోని పెద్దపల్లి గంగమ్మ మరియు వరసిద్ధి వినాయక ఆలయాలలో కొత్తపేట ఇంచార్జ్ ముఖేష్ (అప్పు), టి ఎస్ ఎన్ ఎఫ్ అధ్యక్షులు మునియప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేట టీడీపీ నాయకులు రెస్కో చైర్మన్ ప్రతాప్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. తనకు రెస్కో చైర్మన్ గా అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు టీడీపీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో కో క్లస్టర్ ఇంచార్జ్ తిరుమగల్, కో యూనిట్ ఇంచార్జ్ వరదరాజులు, బూత్ కన్వీనర్ కృష్ణ, 15వ వార్డు పార్టీ అధ్యక్షులు సుకుమార్, హరినాథ్ గౌడ్, లోకి, సురేష్, మురళి, అనౌన్స్మెంట్ మురళి, అంజి, మోహన్ తదితరులు పాల్గొన్నారు...

## తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా
# నాయకులకు శాలువాతో ఘనంగా సన్మానం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ లో ఆగస్టు 15 న దేవి ఫంక్షన్ హాల్ లో జరిగిన వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సు విజయవంతం కావడానికి సహకరించిన వారికి చాఫ్టా(బి) మాజీ సర్పంచ్ ప్రకాష్ మనోహర్ కు, సంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ జంప్గీ జాన్ మాదిగ కి , తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లాల్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్రోల అంజి మాదిగ,ఎమ్మార్పీఎస్ తడ్కల్ కోశాధికారి ఎర్రోళ్ల డేవిడ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి చిలక గంగారం మాదిగ, ప్రధాన సలహాదారు రాజు మాదిగ, సాల్మన్ మాదిగ, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. సహకరించిన గ్రామస్తులందరికీ ఎమ్మార్పీఎస్ మహిళ విభాగం నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాయికల్ తాసిల్దార్ ఉదయ్ కుమార్ గడువు పెంపు



**రాయికల్ ఆగస్టు 18. ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ తాసిల్దార్ ఉన్న నాగార్జున మరో వారం రోజులుసెలవు పొడగించుకోవడంతో తాత్కాలిక తాసిల్దార్ ఉదయ్ కుమార్ మరో వారము తాత్కాలిక తాసిల్దార్ ఉండగలడు

# మార్వాడి గో బ్యాక్ ఉద్యమం ఉధృతం చేస్తాం...
## ఉద్యమకారుడు అలిగే జీవన

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో అలిగే జీవన్ ఉద్యమకారుడు ప్రెస్ మీట్ నిర్వహిస్తూ గో బ్యాగ్ మార్వాడీ అంటూ నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీలు వ్యాపార రంగంలో ఆధిపత్యం చెలాయిస్తున్నారని, దీనివల్ల స్థానిక వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అలిగే జీవన్ మాట్లాడుతూ...మార్వాడీలు తెలంగాణ రాష్ట్రాన్ని విడిచిపెట్టి వెళ్లిపోవాలి. స్థానికులకు వ్యాపార అవకాశాలు ఇవ్వాలి. ఉద్యోగావకాశాలు కూడా స్థానికులకే కలగాలి. ఒకవేళ మార్వాడీలు ఇక్కడే ఉండాలని పట్టుబడితే, రాష్ట్ర ప్రజలు గట్టి నిరసనలు తెలియజేస్తారు. అని అలిగే జీవన్ హెచ్చరించారు. అలాగే, తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన రాష్ట్రంలో స్థానికుల ప్రాధాన్యం తప్పనిసరిగా ఉండాలని,రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ ప్రెస్ మీట్లో ఉద్యమకారులు రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి ఆత్మహత్య అయోధ్యలో ?

**రాయికల్ ఆగస్టు 18 ( రిపబ్లిక్ డేన్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన ఎడమల సాయి రెడ్డి (21) సంవత్సరాలు యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యచేసుకొన్నాడు ఆదివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు అతన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు అయ్యధ్య మాజీ సర్పంచ్ ఎడుమల కొండారెడ్డి కొడుకు హైదరాబాదులో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న సాయి రెడ్డి ఆదివారం ఉదయం స్వగ్రామానికి వచ్చాడు ఆత్మహత్య గల కారణాలు తెలియాల్సి ఉంది అయోధ్య గ్రామంలో సాయిరెడ్డి చనిపోవడం పట్ల గ్రామము లొ విషాదఛాయలు అలముకున్నాయి

# రాయికల్ మండలం అల్లీపూర్ వాసి కి
## డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు ప్రదానం

**రాయికల్ రురల్ ఆగస్ట్18 (రిపబ్లిక్ న్యూస్)**





జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు మీర్జా మాసూమ్ అలీ బేగ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డును ఆదివారం అందుకున్నారు. మెక్సికో లోని టొలాస యూనివర్సిటీ వారు సేవలను గుర్తించి, ఇంటర్నేషనల్ అవార్డును మహారాష్ట్ర లోని సోలాపూర్ లో ప్రధానం చేశారు. చాలాకాలంగా గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవలు అందిస్తున్న మాసూమ్ అలీ బేగ్ సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. మహారాష్ట్ర లోని సోలాపూర్ లో జరిగింది కార్యక్రమంలో టోలాస మెక్సికో యూనివర్సిటీ ప్రొఫెసర్ కట్ట బొమ్మన, జాన్ మాస్టర్, సోనియా, ఇనర్నేషనల్ మలేషియా ఫౌండర్ డాక్టర్ కే ఏ జనార్దన్ మాసూమ్ అలీ బేగ్ కు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమములో తెలంగాణ కో ఆర్డినేటర్ డాక్టర్ కాయితీ శంకర్, మెట్టు దాసు, కొత్తపల్లి రాజేశ్వర్, అంగడి ఆనంద్ తదితరులు పాల్గొని మాసూమ్ అలీ బేగ్ ను అభినందించారు.

# పెద్దపెల్లి జిల్లాలో ప్రవేశించిన రేజంగ్ల రాజ్ కలశ యాత్ర
## స్వాగతం పలికిన పెద్దపల్లి జిల్లా యాదవులు






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్టు18(రిపబ్లిక్ న్యూస్)**



బీహార్ రాష్ట్రములో ప్రారంభమైన రేజంగ్ల రాజ్ కలశ యాత్ర సోమవారం పెద్దపల్లి కి చేరుకుందిపెద్దపల్లి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రేజింగ్ల రాజ్ యాత్ర ను పెద్దపెల్లి జిల్లా పరిధి దుబ్బపల్లి నుండి యాత్రను ఎదుర్కొని 60 కార్లతో సుల్తానాబాద్ చేరుకుగా సుల్తానాబాద్ అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు అనంతరం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా వరకు చేరుకొని నినాదాలు చేసిన యాదవ సంఘం నాయకులు అనంతరం కలశానికి పూలమాలలు సమర్పించి అక్కడి నుండి ర్యాలీగా బస్ స్టాండ్ వైపు నుండి గోదావరిఖని వెంట మంచిర్యాల జిల్లా లోకి ప్రవేశించింది ఈ సందర్భంగా యాత్ర పెద్దపెల్లి జిల్లా కన్వీనర్ మారం తిరుపతి యాదవ్, జాతీయ కౌన్సిలర్ మెంబర్ సధినేని మహేందర్ నాథ్ యాదవ్,పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని రాజేందర్ యాదవ్, మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తమ్మడవేణి ఓదేలు, మాట్లాడుతు 1962లో భారత్ చైనా యుద్ధంలో దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన 114 మంది యాదవ వీర యోధుల స్మారకార్థం అహిరా (యాదవ్) రెజిమెంట్ స్థాపించినట్లు వెల్లడించారు ఈ కలశ యాత్ర బీహార్ లో 123 రోజుల క్రితం ప్రారంభించగా సోమవారం రోజు న పెద్దపల్లి కి చేరుకుంది,ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు శిలారపు పర్వతాలు యాదవ్, బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ యాదవ్ నవీన్ యాదవ్, బత్తిని లచ్చయ్య,నూనెటి సంపత్ యాదవ్, గుండేటి ఐలయ్య యాదవ్,తాత రాజన్న, అట్ల సాగర్ ఆవుల ఎల్లయ్య, , ఆవుల లత, ఆవుల మహేష్, మెండ మహేందర్ మంద మల్లయ్య సూలిగే శేఖర్ తదితరులు పాల్గొన్నారు,

## రాయికల్ జర్నలిస్ట్ డాక్టర్ కాయితి శంకర్ కు
# అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు






**రాయికల్ పట్టణం**
**ఆగస్ట్ 18 (రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కాయితి శంకర్కు సోమవారం మహారాష్ట్ర షోలాపూర్లో అమెరికా యూనివర్సిటీ అధికారులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డును ప్రదానం చేశారు. ప్రజలను చైతన్యపరిచే కథనాల ద్వారా జర్నలిజం రంగంలో ఆయన చేసిన కృషికి ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు

# హిందూ ఉత్సవ కేంద్ర సమితి కి రూ.51 వేల విరాళం.
## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్.

**తాండూరు. ఆగస్టు 18 (రిపబ్లిక్ న్యూస్)**






హిందూ ఉత్సవ కేంద్ర సమితికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్,వర్త్య విఠల్ నాయక్ రూ.51వేల విరాళం అందజేశారు. సోమవారంమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ ను హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు ఉత్సవ కమిటీ సభ్యులతో కలిశారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్.రూ. 51 వేలను విరాళంగా అందజేశారు. అదేవిధంగా హిందూ ఉత్సవ సమితి కార్యక్రమాలకు హాజరవుతానని వెల్లడించారు .ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, కోశాధికారి రొంపల్లి సంతోష్,అధికార ప్రతినిధి పర్యాద రామకృష్ణ, ఉపాధ్యక్షులు గూలి పరమేశ్వర్,కోటం ప్రసాద్, సహాయ కార్యదర్శులు పడిమతి వెంకటేష్ (మిర్చి వెంకట్ )రజక నర్సింహా, లోకేష్, మీడియా ఇంచార్జ్ కుమార్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కి 66 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం**

**ఫిర్యాదిదారుల సమస్యలను నిర్ణీత గడువు లోపల పరిష్కరించండి**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల క్రైం, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 66 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని**

1). బండిఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన చిన్న మద్దిలేటి మరి కొంతమంది రైతుల యొక్క 60 లక్షల విలువ గల 4000 వరి ధాన్యం బస్తాలు బండిఆత్మకూరు మండలం చిన్న దేవలాపురం గ్రామానికి చెందిన వడ్ల వ్యాపారి శాఖమూరి.సుబ్బారెడ్డి కొని వారం రోజులలో డబ్బులు ఇస్తానని కర్ణాటక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వాటిని అమ్మి డబ్బులు పోవు చేసుకుని మాకు ఇవ్వకుండా మమ్మల్ని మోసం చేస్తున్నాడని నాకు న్యాయం చేయండని జిల్లా ఎస్పీకి రైతులు ఫిర్యాదు చేశారు.

2). నాకు ఉద్యోగం ఇప్పిస్తానని లక్క. హరి ప్రసాద్ నా వద్ద నుండి 99,000/- రూపాయలు ఫోన్ పే ద్వారా తీసుకుని ఇంతవరకు జాబ్ చూపించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఉన్నాడని నాకు న్యాయం చేయండని పాణ్యం మండలం భూపనపాడు గ్రామానికి చెందిన వినోద్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

3). హైదరాబాదులో నివాసం ఉంటున్న విజయ శ్యామలాదేవి నుండి 6.08 సెంట్లు పొలం కొనుటకు 67,50,000/-అగ్రిమెంట్ రాయించుకుని లక్ష రూపాయలు అడ్వాన్స్ గా ఇవ్వడం జరిగింది. ఎన్నిసార్లు సంప్రదింపులు జరిపిన సమాధానం లేదు కావున వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయండని రుద్రవరం మండలం డి. కొట్టాల గ్రామానికి చెందిన శరభారెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

4). ఆకుల. రమేష్ యాదవ్ మీసేవ కోఆర్డినేటర్ గా మరియు డాక్యుమెంట్ రైటర్ గా బండి ఆత్మకూర్ నందు పనిచేయుచున్నాడు. ఆధార్ సెంటర్ మంజూరు కావాలంటే బోయ రాజశేఖర్ కి 20,000/- రూపాయలు పంపమని చెప్పగా నేను పంపించాను. డబ్బులు తిరిగి ఇవ్వకుండా, ఎలాంటి అనుమతులు ఇప్పించకుండా ఇబ్బంది పెడుతున్నాడని నాకు న్యాయం చేయండని నంద్యాల టౌన్ కు చెందిన ముస్తాక్ భాష జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# పిజిఆర్ఎస్ అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**



**నంద్యాల, ఆగస్టు 18( రిపబ్లిక్ న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజలు జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం పిజిఆర్ఎస్ సమావేశానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ వారికి అర్థమయ్యే విధంగా స్పష్టంగా ఇవ్వాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్-ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువు లోపల పరిష్కరించాలన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

కొలిమిగుండ్ల మండలం, మదనంతపురం గ్రామానికి చెందిన ఎస్. పెద్ద శేఖర్ తనకు సొంత ఇల్లులేదని ప్రస్తుతం బాడగింట్లో ఉంటున్నామని నాకు ఇంటి స్థలం మంజూరు చేయించగలరని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. ప్యాపిలి మండలం, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పి.మద్దయ్య సర్వే నెంబర్ 81/65లో ఎకరా భూమి తన పేరు మీద ఉంది. ఈ భూమిని రీసర్వే చేయగా రీ సర్వేలో ఎకరా కంటే తక్కువగా చూపిస్తూ హద్దులు నాటారు కావున తన భూమి తనకు ఖచ్చితమైన హద్దులు చూపించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు

గడివేముల మండలం, గడివేముల గ్రామానికి చెందిన కత్తి శ్రీనివాసులు తనకు వస్తున్న వికలాంగుల పెన్షన్ ను తొలగించడం జరిగిందని తిరిగి తనకి పెన్షన్ పునరుద్ధరించాలని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు

ఇంకా ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై బాధితులు కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అవయవదానంపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల, ఆగస్టు 18 (రిపబ్లిక్ న్యూస్):** ప్రతి ఒక్కరూ అవయవదానంపై అవగాహన కలిగి ఉండాలి. అవయవ దానం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి జీవితంలో వెలుగులు నింపే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో... జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో గత జూన్ మాసంలో మొట్టమొదట అవయదానం చేసిన మహిళ బోప్ప సుజాత గారి కుటుంబ సభ్యులకు 50 వేల నగదు పారితోషము, ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నంద్యాల మండలం గుంతనాల గ్రామ నివాసి బొప్పా సుజాత గోస్పాడు మండలం తేళ్లపూరి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తుండేవారు. గత జూన్ నెల ఒకటో తారీఖున ఆమె రోడ్డు ప్రమాదనికి గురవ్వగా.. తనను బతికించడం కోసం డాక్టర్లు తీవ్రంగా కృషి చేశారు. అయినా ఆమె బ్రెయిన్ డెత్ కు కావడంతో వారి సోదరి డాక్టర్ విజయ, సోదరుడు సునీల్ కుటుంబ సభ్యులను అవయవ దానం కోసం ఒప్పించి రెడ్ క్రాస్ ను సంప్రదించారు. ఈ మేరకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీన అవయవ దానము చేయించి ఏడు మంది జీవితాలలో వెలుగు నింపేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి నగదు పారితోషికంగా 50వేల రూపాయలు కలెక్టర్ అందజేయడంతో పాటుగా డాక్టర్ విజయా, ఆమె సోదరునికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అవయవ దానం చేసిన బొప్పా సుజాత సోదరి డాక్టర్ విజయ మాట్లాడుతూ... అవయవ దానంపై చాలామందికి అపోహలు ఉన్నాయని.. మన కుటుంబ సభ్యులు ఎవరైనా చనిపోయినప్పుడు వారి అవయవాలు దానం చేయడం వల్ల తమ మనుషులు బ్రతికి ఉన్నారన్న సంతృప్తి కలుగుతుందన్నారు. తన సోదరి అవయవాలు దానం చేయాలని నిర్ణయించుకున్నా... ఏ విధంగా ముందుకు వెళ్లాలో తోచలేదని.. ఆ సమయంలో రెడ్ క్రాస్ ను సంప్రదించామని చెప్పారు. ఆ సందర్భంలో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని శాఖలు తమకు సహకరించాయని ఇందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో జేసి సి విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, రెడ్ క్రాస్ మాజీ చైర్మన్ దస్తగిరి పర్ల, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీమా సొమ్ము జమ.. ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం



**బండి ఆత్మకూరు, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని జిసి పాలెం గ్రామానికి చెందిన అనకల లక్ష్మీదేవి గత ఏడాది సెప్టెంబర్ 3న ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మృతి చెందింది. దీంతో ఆనాడు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి స్థానిక టిడిపి నాయకులు కంచర్ల చిన్న లింగారెడ్డి జరిగిన విషయాన్ని తీసుకువెళ్లడంతో సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి ప్రమాద బీమాకు సిఫార్సు చేశారు. ఈ క్రమంలో మృతురాలి భర్త అనకల స్వాములు బ్యాంకు ఖాతాలో రూ 5 లక్షలు నగదు జమైనట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే స్వగ్రామం వేల్పునూరుకి వెళ్లి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అండగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ మోహన్ రావు టిడిపి కార్యకర్తలు కదిరి మాధవస్వామి, ప్రసాద్, షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- గ్రామ సర్పంచ్ సంధ్య**




సర్పంచ్ సంధ్య కు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

**బండి ఆత్మకూరు, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్):-** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ సర్పంచ్ సిరుమాను సంధ్య సూచించారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ భావన, డాక్టర్ సవిత ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారందరికీ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా గ్రామ సర్పంచ్ సంధ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె వైద్య సిబ్బందితో కలిసి ప్రజలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఎడతెరిపిలేని వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు ట్యాంకర్ బోల్తా... తప్పిన పెను ప్రమాదం





**బనగానపల్లె ఆగస్టు 18 (రిపబ్లిక్ న్యూస్)** బనగానపల్లెలో పట్టపగలు లోడ్ తో వెళ్తున్న ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది.

జమ్మలమడుగు నుండి ఎనకండ్ల సిమెంట్ ఫ్యాక్టరీ కి లోడ్ తో వస్తున్న ట్యాంకర్ అవుకు వైపు వెళ్లి బండల ఫ్యాక్టరీల సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కి చిన్నపాటి గాయాలతో బయటపడడం జరిగింది. డ్రైవర్ పక్కకు తిప్పకపోతే ట్యాంకర్ ఫ్యాక్టరీలోకి దూసుకుని వచ్చేదని... పెను ప్రమాదమే తప్పిందని స్థానికులు భావిస్తున్నారు

# ఆత్మహత్య చేసుకునే దంపతులను కాపాడిన ఎస్సై దుగ్గిరెడ్డి



**బనగానపల్లె ఆగస్టు 18(రిపబ్లిక్ న్యూస్)** అప్పుల బాధ తాళలేక చావే పరిష్కారమని బనగానపల్లె ఎస్ఆర్బిసి దగ్గర కాలువలో పడడానికి వెళ్లిన దంపతులు స్థానికులు చూసి బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ కు సమాచారాన్ని అందజేశారు. దీంతో సీఐ వెంటనే స్పందించి ఎస్ఐ దుగ్గిరెడ్డి మరియు వారి పోలీస్ సిబ్బంది పంపించి ఇద్దరి దంపతుల నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. అప్పులు చేసినంత మాత్రాన చావే కారణం కాదని వాటికి పరిష్కారం ఉంటుందని ఎస్ఐ దుగ్గిరెడ్డి వారికి అభయం ఇచ్చారు. అనంతరం దంపతులకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపడం జరిగింది.

# కాటసాని రామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సోషల్ మీడియా మండల అధ్యక్షుడు సాధక్ హుసేన్



**బనగానపల్లె ఆగస్టు 18 (రిపబ్లిక్ న్యూస్)** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి 59వ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా మండల అధ్యక్షుడు సాదక్ హుస్సేన్ బొకే బొకేజీ శుభాకాంక్షలు తెలిపారు. సాధక్ హుస్సేన్ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో ఏ కార్యకర్త అయినా ఏ నాయకుడైనా అన్నా అని పలకరిస్తే క్షేమం కోరుకునే మనసున్న మారాజు బనగానపల్లె కాటసాని రామిరెడ్డి అని కొనియాడారు. కాటసాని స్వగృహం నందు భారీ ఎత్తున నియోజకవర్గ ప్రజలు వైసిపి అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కాటసాని రామిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# నా జీవితం ప్రజాసేవకే అంకితం

**- బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**






**బనగానపల్లె ఆగస్టు 18 (రిపబ్లిక్ న్యూస్)** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు ఘనంగా నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి 59 వ పుట్టినరోజు వేడుకలు. మనసున్న మహారాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. బనగానపల్లె నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించిన కాటసాని రామిరెడ్డి 59వ పుట్టినరోజు వేడుకలు. కాటసాని రామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి. ఆయన పుట్టినరోజు సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ వాణిజ్య విభాగ మండల అధ్యక్షుడు పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 108 టెంకాయలు పగలగొట్టి పుట్టినరోజు వేడుకలు జరిపిన వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు. కాటసాని రామిరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేయడానికి పెద్ద ఎత్తున హాజరైన బనగానపల్లె నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు ,సోషల్ మీడియా సభ్యులు, కాటసాని అభిమానులు, ప్రజా ప్రతినిధులు. ఆయన మాట్లాడుతూ నా జీవితం ప్రజాసేవకే అంకితం, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, బనగానపల్లె నియోజకవర్గం తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా రైతులు,అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్న అలాగే తనకు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్ మోహన్ రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, ఉమ్మడి శ్రీకాంత్ రెడ్డి, అబ్దుల్ ఫైజ్, అబ్దుల్ ఖైర్, పాపిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, అంబటి రవికుమార్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు సాధక్ హుసేన్, ఎంపీటీసీ అబ్దుల్ తాహిర్, వైసిపి కార్యకర్తలు, నాయకులు, కాటసాని అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాల వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశాలు

**జిల్లావ్యాప్తంగా ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదుల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు**

**తెలుసుకుంటున్నా పోలీస్ అధికారులు - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల క్రైం, ఆగస్టు 18, (రిపబ్లిక్ న్యూస్):** విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ హెచ్చరిక ఉన్న నేపద్యంలో నంద్యాల జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అప్రమత్తతో వ్యవహరించాలని అధికారులను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు ఎస్పీ కొన్ని సూచనలు చేశారు. భారీ వర్షం లేదా ఈదురుగాలుల సమయంలో ప్రజలు స్తంభాలు లేదా చెట్ల కింద నిలబడవద్దు. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలుచున్న ప్రదేశాలలో , రోడ్డు పక్కన కాలువలో నీరు పైకి ప్రవహించే ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తలతో వ్యవహరించాలి. ముఖ్యంగా మట్టి మిద్దెలలో ఉన్న వారు శిథి1లావస్థకు చేరుకున్న ఇళ్లలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. వర్షం పడే సమయంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. చెరువులు, కుంటలు, నదులు, కాలువలు, ఇతర జలాశయాలను నిరంతరం పోలీసు అధికారులు పర్యవేక్షించాలి. ప్రమాదకర స్థాయిలో నీరు ఉన్న ప్రదేశాలలో, లోతును సూచించే, ప్రమాదం గురించి హెచ్చరించే బోర్డులను ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాటు చేయాలి ఉదాహరణకు, "లోతుగా ఉంది, దయచేసి దూరంగా ఉండండి", "ఈత కొట్టడం నిషేధం", "పిల్లలు లోపలికి అనుమతించబడరు" వంటి సంకేతాలు ఉపయోగించాలన్నారు. గ్రామ ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఉధృతంగా ప్రవహించే కాలువల వద్దకు పిల్లలు వెళ్లకుండా చూడాల్సిన ఆవశ్యకతను వివరించి

నీటిలో దిగడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నీటి వనరుల దగ్గరకు వెళ్లకుండా చూసుకోవాలని, ముఖ్యంగా వర్షాలు పడుతున్నప్పుడు లేదా నీటిమట్టాలు ఎక్కువగా ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో కాలువలు పొంగిపొర్లే అవకాశం ఉన్న ప్రాంతాలు, కట్టలు బలహీనంగా ఉన్న ప్రదేశాలు, చరిత్రలో వరదలు వచ్చిన ప్రాంతాలను గుర్తించి ఇతర శాఖల సమన్వయంతో ప్రజలను అప్రమత్తం చేయాలి. నిరంతరం ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా కాలువలు ప్రమాదకర స్థాయిలో ఉంటే లేదా వరదలు వచ్చే అవకాశం ఉంటే, వెంటనే సంబంధిత స్థానిక పరిపాలనాధికారులకు అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు సమాచారం తెలియజేయాలని కోరారు. వర్షాకాలంలో వరదలు వచ్చే అవకాశం ఉంటే, గ్రామస్తులకు ముందస్తు హెచ్చరికలు అందించడానికి ఏర్పాట్లు చేయాలని (ఉదాహరణకు, మైకులు, మొబైల్ సందేశాలు) చెప్పారు. ప్రజలను తరలించాల్సిన అవసరం ఏర్పడితే, సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు. వర్షాకాలంలో ప్రజల భద్రతకు సంబంధించి జిల్లా పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# హైదరాబాద్ కూకట్‌పల్లిలో దారుణం

## ఇంట్లో ఒంటరిగా ఉన్న పన్నెండేళ్ల బాలిక హత్య

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండలం మల్లికార్జునపల్లికి చెందిన రేణుక, మక్త క్యాసారం గ్రామానికి చెందిన కృష్ణ దంపతులు కూకట్పల్లిలో నివాసం ఉంటున్నారు బతుకుదెల కోసం హైదరాబాదు వచ్చా మేము ఇద్దరము ప్రైవేట్ జాబ్ చేస్తున్నాము పిల్లలు ఇద్దరూ చదువుకునే వారు. మా కుమార్తె సహస్ర (12) ఇంట్లో ఒంటరిగా ఉండగా దారుణ హత్యకు గురైంది. తల్లిదండ్రులు విధులకు వెళ్ళిన సమయంలో ఈ ఘటన జరిగింది. పాఠశాల సిబ్బంది ఫోన్ చేయడంతో ఇంటికి వచ్చిన తండ్రి, కుమార్తె మంచంపై కత్తిపోట్లతో చనిపోయి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో చిన్నారిని చంపేసి పరారయ్యారు.కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు




కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన చేరుకున్నారుపోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు.కాగా, చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు



# కరెంటు వైరు తెగిపడి ఎద్దు మృతి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**



ప్రమాదవశాత్తు విద్యుత్తు వైరు తెగిపడి ఎద్దు మృతి చెందిన ఘటన చెన్నూరు మున్సిపల్ కేంద్రంలో చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన మాణిశెట్టి రమేష్ అనే నిరుపేద రైతుకు చెందిన ఎద్దు మహంకాళి వాడ మీదుగా వెళ్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు వైరు తెగిపడి మృతి చెందింది. ఎద్దు విలువ 60వేల వరకు ఉంటుందని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఈ ప్రమాదంలో మృతి చెందిన తన ఎద్దు నష్టాన్ని భర్తీ చేయాలని రైతు రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు.

## రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన వైకాపా రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ బాబు

**పుంగనూరు ప్రతినిధి,18 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**



మాజీ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ బాబు మర్యాదపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ ఈ నియామకానికి కృషి చేసిన పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారికి మా గురువర్యులు యువనాయకులు రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా గారికి మరియు తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గారికి , మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు జి నాగభూషణం రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆర్ సుధాకర్ రెడ్డి, మాజీ సింగల్ విండ్ అధ్యక్షుడు రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అసభ్యంగా ప్రవరించిన ఒకరిపై ఫొక్సో కేసు నమోదు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**




కోటపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కోటపల్లి ఎస్సై రాజేందర్ తెలిపారు. కోటపల్లి ఎరువుల పంపిణీ కేంద్రం వద్ద హమాలి పని చేస్తున్న కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పోగుల సురేష్ అనే వ్యక్తి విద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తించగా, విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయురాలు పిర్యాదు చేయడంతో విచారణ జరిపి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సురేష్ పై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఆయన తెలిపారు. అభం శుభం తెలియని చిన్నారుల పట్ల, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేందర్ హెచ్చరించారు.

## చౌడేపల్లి మండల కేంద్రంలో జనసేన జెండా ఆవిష్కరించిన పసుపులేటి హరి ప్రసాద్


**పుంగనూరు ప్రతినిధి 18 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**



జనసేన పార్టీలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే పదవులు వెతుక్కుంటూ వస్తాయని ఉమని చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు, రాష్ట్ర హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పూనూర్ నియోజకవర్గంలో జనసేన జెండా గర్జన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు.పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకుడు కోలా శివ శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కల్లూరు నుంచి రోడ్ షో ప్రారంభమై సోమల మండలం సూర్య గారి పల్లి 100 అడుగుల జనసేన జెండాను ఆవిష్కరించారు అనంతరం సోమల బస్టాండు , వాస్తవాలు చౌడేపల్లి సర్కిల్ వద్ద జనసేన జెండాను ఆవిష్కరించారు అనంతరం పుంగనూరులోని తూర్పుగోదావరి జిల్లా వద్ద ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు అధికారి కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, అనంతరం పుంగునూరు ప్రవీణ్ లో బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక శ్రీరస్తు కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జనసేన మండల్ నాయకులు హేమంత్ కుమార్, చరణ్ రాయల్ మరియు పుంగనూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవ యుద్ధ వీరుల మట్టితో కలశం యాత్ర

### స్వాగతం పలికిన యాదవ సంఘం నాయకులు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18(రిపబ్లిక్ న్యూస్)**

గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ టి జంక్షన్ వద్ద చైనా భారత్ యుద్ధంలో యాదవులు సైనికులు ధైర్యసహసాలు ప్రదర్శించి అమరులైన యాదవుల మట్టి కలశం తో సైనికులు దేశ యాత్రను చేపట్టారుసోమవారం ఈ యాత్ర గోదావరిఖనికి చేరుకున్న సందర్భంగా సైనికులు మాట్లాడారు. 1962లో జరిగిన చైనా భారతి యుద్ధంలో వేలాదిమంది సైనికులను యాదవ యుద్ధ వీరుల (రేసంగుల్ వార్) చంపారని తెలిపారు. ఈ యుద్ధంలో చనిపోయిన యాదవుల మట్టిని కలశంలో తీసుకొని దేశయాత్ర చేపడుతున్నామని తెలిపారు. రామగుండం నగరానికి యాదవ యుద్ధ వీరుల మట్టిని కలశం యాత్రకు యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెల్లి వారికి స్వాగతం పలికారు. గోదావరిఖనిలో అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియపరచారు. ఆర్మీలో ప్రత్యేకంగా యాదవుల రేజ్మెంట్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మీ విశ్రాంత జవాన్ జక్కుల శ్రీను నక్క మహేష్ కన్వీనర్ మారం తిరుపతి యాదవ సంఘం నాయకులు పాతిపెల్లి రవి యాదవ్, మెండే లింగయ్య యాదవ్, బోయిన్ మల్లేష్ యాదవ్, పోచం యాదవ్, కొమ్ము కుమార్ యాదవ్, ఆర్కే యాదవ్, రాజన్న యాదవ్, చుక్కల శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అల్లూరి రవి కుమార్ యాదవ్, రేడియం శీను యాదవ్ సంఖ్యలో యాదవులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన కోడిపెల్లి గోపాల్ రెడ్డి

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 18 (రిపబ్లిక్ న్యూస్)**



రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా నియమితులైన రాచమడుగు వెంకన్నకు భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు, జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోడిపెల్లి గోపాల్ రెడ్డి సోమవారం మాట్లాడుతూ రాచమడుగు వెంకన్న ముమ్మందు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు

## మహిళా శక్తి సంబరాలు కొత్త సంఘాల ఏర్పాటుపై శిక్షణ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలో, మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా, ప్రభుత్వ ఆదేశానుసారంగా కొత్త సంఘాల ఏర్పాటుపై శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా, గ్రామాల్లో వృద్ధులు, దివ్యాంగులు, కిశోర బాలికల సంఘాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. నూతన ఏపీఎం అనంతయ్యను మండల సీసీలు, వీఓఏలు, అకౌంటెంట్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ సంఘం సభ్యులు, వీఓఏలు, మండల సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజావాణికి తక్కువ సంఖ్యలో ప్రజలు వచ్చారు. ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

## 67 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు : సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 67 మంది లబ్ధిదారులకు రూ. 17.19 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంగారెడ్డి నియోజకవర్గానికి మంత్రుల కంటే ఎక్కువ మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, చక్రపాణి, విట్టల్, గోవర్ధన్, వరకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

### శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

### సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 18 (రిపబ్లిక్ న్యూస్)**





ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కథలాపూర్ మండలం భూషణ్రావుపేట గ్రామంలో ఎక్కడ అర్హులైన 41 మంది లబ్ధదారులకు 15 లక్షల 76 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం చింతకుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20 లక్షల తో నిర్మించిన అదున్నపు తరగతి గదులను ప్రారంభించారు. చింతకుంట గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణనికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 22 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంలో పెను మార్పులు తీసుకు వస్తున్నారని తెలిపారు.. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి మేలు జరిగేలా కార్యక్రమలు చేపడుతున్నారని అన్నారు.

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ పాపన్న..

### గోల్కొండ ఖిల్లాపై తెలంగాణ పౌరుషాని చాటిన ధీరుడు పాపన్న : నీలం మధు ముదిరాజ్



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19రిపబ్లిక్ న్యూస్**

పటాన్చెరు నియోజకవర్గం చిట్కుల్ ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయంలోపీడిత ప్రజల పక్షాన నిలిచి దళిత, బహుజన వర్గాలకు అండగా నిలబడి బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సోమవారం సర్దార్ పాపన్న జయంతి పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడిగా జన్మించి రాజుల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అని కొనియాడారు.జమీందార్లు, పెత్తందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు, ధనిక వర్గాలకు వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగరేసి పేద ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తిని అలవర్చుకుని భవిష్యత్తులో మన హక్కుల సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## సంగారెడ్డి లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుక

### తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19రిపబ్లిక్ న్యూస్**



వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ .సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని, సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సర్దార్ పాపన్న గారి పోరాటాలు, త్యాగాలు వెనకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడటమే కాకుండా సామాజిక సమానత్వానికి మార్గదర్శకమయ్యాయని అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకలుగా జరపడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గం శాసన సభ్యులు చింతా ప్రభాకర్ ,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# మీ పనితీరు భేష్ అందుకే ఈ పురస్కారం

**- టీమ్ ఎన్టీఆర్ కృషితో ఎన్నో మెగా ఈవెంట్లను విజయవంతం చేశాం**

**- మొత్తం 376 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు18 (రిపబ్లిక్ న్యూస్)**

జిల్లా అధికారుల సమష్టి కృషి తోనే ఎన్నో మెగా ఈవెంట్లను విజయవంతంగా నిర్వహించగ లిగామని. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో ఉత్తమ ఫలితాల సాధనకు సమర్థవంత మైన అధికారులు, సిబ్బంది పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కలెక్టర్ లక్ష్మీశ. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన 376 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకు రావడంలో భాగస్వాములు కావాలంటూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విజయవాడ నగరంలో గత ఏడాది కాలంలో ఎన్నో భారీ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని. ఒకవైపు ఆయా శాఖల కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తూనే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అహర్నిశలు కృషిచేశారని పేర్కొన్నారు. ఈ రోజు అవార్డులు అందుకున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బందితో పాటు స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, కళాకారులు ఇలా ప్రతిఒక్కరి భాగస్వామ్యం ఉందని. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తుచేసుకోవాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

అవార్డుల గ్రహీతలు: కలెక్టర్ లక్ష్మీశ. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం శాఖల వారీగా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమం సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు పొందిన జిల్లా అధికారులు: డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా పశుసంవర్థక అధికారి డా. ఎం.హనుమంతరావు, జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, సీపీవో వై.శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాసరావు, ఎల్‌డీఎం కె.ప్రియాంక, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాస రావు, డీటీసీ ఎ.మోహన్, ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ టి.శ్రీనివాసరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జి, జిల్లా జైలు సూపరింటెండెంట్ మొహమ్మద్ ఇర్ఫాన్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి రుక్సానా సుల్తానా బేగం, జిల్లా ఉపాధి కల్పన అధికారి సీ.మధుభూషణరావు, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ ఎన్.షణ్ముగం, జిల్లా మత్స్య అధికారి సీఎస్ చక్రాణి, డీఎఫ్‌వో జి.సతీష్, గ్రౌండ్ వాటర్ డీడీ ఎం.నాగమల్లేశ్వరరావు, హౌసింగ్ అధికారి ఎం.రజనీ కుమారి, ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.మోహనరావు, మెప్మా పీడీ పి.సాయిబాబు, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి ఎ.శ్రీనివాస్‌కుమార్, జిల్లా మైనారిటీ అధికారి అబ్దుల్ రబ్బానీ, మైనారిటీస్ కార్పొరేషన్ ఈడీ ఫర్జానా బేగం, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు తదితరులు అవార్డులు పొందారు.

## పొక్కునూరు గ్రామ ప్రాథమి కోన్నత పాఠశాలలో
# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆకస్మిక తనిఖీ

**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు ప్రతినిధి, ఆగస్టు18 (రిపబ్లిక్ న్యూస్)**





ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలంలోని పొక్కునూరు గ్రామంలో సోమవారం నాడు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల ఆవరణను పరిశీలించి, అక్కడి సౌకర్యాలు, పరిస్థితులను సమీక్షించారు. తనిఖీ సమయంలో సౌమ్య విద్యార్థులతో కరచలనం చేసి, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడారు. విద్యార్థుల నుండి వారి అభ్యసన ప్రగతి, పాఠశాల లో జరిగే కార్యక్రమాలు వారి అనుభవాల గురించి వివరాలు తెలుసుకున్నారు. అదే విధంగా, ఉపాధ్యాయులతో కూడా సమావేశమై, వారు బోధించే పాఠ్యాంశాలు, బోధనా విధానాలు విద్యార్థుల పట్ల వారి వైఖరిని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్శనలో పాఠశాలలోని విద్యా నాణ్యత సౌకర్యాలపై తంగిరాల సౌమ్య సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి యువనేత నారా లోకేష్ చొరవతో విద్యా వ్యవస్థలో చేపడుతున్న సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పొక్కునూరు గ్రామంలోని ఈ పాఠశాలలో ప్రస్తుతం రెండు ప్రాథమిక పాఠశాలలు, ఒక ప్రాథమికోన్నత పాఠశాల ఒక మాధ్యమిక పాఠశాల ఉన్నాయని, వీటి ద్వారా స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని ఆమె గమనించారు. ఈ తనిఖీ కార్యక్రమం విద్యార్థులు ఉపాధ్యాయులలో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపడుతున్న కృషిని ప్రతిబింబి స్తుందని ఆమె అన్నారు. ఈ సందర్శనలో స్థానిక ప్రజాప్రతి నిధులు, పాఠశాల సిబ్బంది గ్రామస్థులు కూడా పాల్గొన్నారు. తంగిరాల సౌమ్య ఈ చొరవ గ్రామంలో విద్యా వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కూటమి నేతలు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎదుగుతూ ఎదిగేలా చేయందిస్తాం

**- పీ4లో భాగస్వాములైన వర్ధమాన్ వికాస్ సంస్థ**

**- 500 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా ముందుకొచ్చిన సంస్థ - ఇదే బాటలో బిల్డర్స్ అసోసియేషన్**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు18 (రిపబ్లిక్ న్యూస్)**





సమాజాన్ని పేదరికం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి దార్శని కతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతా మంటూ ప్రతిరోజూ ఎంతోమంది తో పాటు ఎన్నో సంస్థలు స్వచ్ఛందంగా ముందుకొస్తు న్నాయి. తాజాగా సోమవారం వర్ధమాన్ వికాస్ సంస్థ, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (విజయవాడ సెంటర్) వరుసగా 500 బంగారు కుటుంబాలు, 74 బంగారు కుటుంబాలకు మార్గ దర్శనం చేస్తామంటూ పీ4తో చేతులు కలిపాయి. ఈ మేరకు సంస్థల ప్రతినిధులు కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు ఆసక్తిని తెలియజేస్తూ ప్రమాణ పత్రాలు అందించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి శూన్య పేదరికం కీలకమని. సమాజంలో పేదరికం ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ఆవిష్కృతమైన పీ4లో భాగ స్వాములైనందుకు వర్ధమాన్ వికాస్ సంస్థ, బిల్డర్స్ అసోసియేషన్‌లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 6,102 మంది మార్గదర్శులు 53,370 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వెల్లడించారు. కార్యక్రమంలో వర్ధమాన్ వికాస్ సంస్థ సభ్యులు సీతల్ జైన్, దీక్షిత్ జైన్, దీక్షిత్ చౌహాన్, ప్రవీణ్ జైన్, యోగేష్ జైన్, మోనికా జైన్, ప్రియా జైన్, స్తుతి జైన్, యష్మీ జైన్ తదితరులతో పాటు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ సెంటర్ ఛైర్మన్ జె.వెంకటేశ్వర రావు, సభ్యులు ఎన్టీ వెంకటేశ్వరరావు, బి.రాఘవరావు, వి.వెంకటేశ్వర రావు, ఎన్.నరేంద్ర తదితరులు భాగస్వాములయ్యారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు





**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, ఆగస్టు18 (రిపబ్లిక్ న్యూస్)**

కంచికచర్ల పట్టణం పార్టీ నాయకులు నారిశెట్టి శ్రీనివాసరావు కుమారుని వివాహా అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమానికి నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి హాజరై వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం
# పాలకవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు18 (రిపబ్లిక్ న్యూస్)**

కాసరబాధ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు నూతనంగా ఎన్నికాకబడిన ప్రెసిడెంట్ కోమటి వెంకటకృష్ణ రావుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. కార్యక్రమం లో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట పట్టణంలో రోడ్డు మరమ్మత్తు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు18 (రిపబ్లిక్ న్యూస్)**

ఇటీవల కురిసిన వర్షాల కారణం గా జగ్గయ్యపేట పట్టణంలోని విలియంపేట రైల్వే ట్రాక్ వద్ద రోడ్డు కోతకు గురైన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అక్కడికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలిం చారు. వెంటనే సంబంధిత అధికారులు, స్థానిక నాయకుల తో సమీక్ష జరిపి, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా త్వరితగతిన మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఈరోజు జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే స్వయంగా దగ్గరుండి పరిశీ లించారు. ప్రజలకు సౌకర్యం కలగాలనే దృష్ట్యా పనులు నాణ్యంగా, వేగంగా పూర్తి చేయాలని ఆయన అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అట్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం
## పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు18 (రిపబ్లిక్ న్యూస్)**



అడవిరావులపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు నూతనంగా ఎన్నికాకబడిన ప్రెసిడెంట్ గర్మిడి సురేష్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. కార్యక్రమం లో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పిఎమ్‌ఏవై జి౦3 ఇళ్ళు బాధితులకు ఎప్పుడు ఇస్తారు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు18 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రధాన మంత్రి అవాస యోజన కింద పేదలకు ఇళ్ళు ఇచ్చే కార్యక్రమం 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం ఆనాడు పథకం మొదలు అయిన తరువాత చాలా చోట్ల చాలా మంది ఇళ్లకు అప్లికేషన్ పెట్టుకున్నారు. చాలా మందికి ఇళ్ళు చేతివరకు వచ్చాయి అంటే కట్టడం అయిపోయింది. కానీ నందిగమలో మాత్రం చాలా వరకు పూర్తి కాలేదు హనుమంతుపాలెం రోడ్డులో ఆ అరకొరగా కట్టిన చోట ఇప్పుడు ఏమి జరుగుతుందో అక్కడ ఎలా ఉందో మరి ఆ అధికారులకే తెలియాలి. అక్కడ పట్టించుకునేవారు లేరు ఇళ్ళకు పెట్టుకుని ఇంకా ఇళ్ళు చేతికి రాక మధ్యలో ప్రభుత్వం మారి వాళ్ళు వచ్చి పట్టించుకుమున్నట్టు నటించి బ్యాంక్ లో హడావుడి చేసి ఇళ్ళ స్థలాలు కేటాయించిన వారిని హడావుడిగా పిలిచి ఇళ్ళు వెంటనే ఇచ్చే వారిలాగా బ్యాంక్ లో సంతకాలు చేయించుకుని బ్యాంక్ లో టిడ్కో హౌసింగ్ వారి అకౌంట్ లో డబ్బులు వేశారు. తర్వాత ఇల్లులు కట్టలా ఆతర్వాత బ్యాంక్ వారు ఇళ్ళు మంజూరు అయిన వారిని టార్గెట్ చేస్తూ ఫోన్,మెస్సేజ్, ఇమెయిల్స్ ఇలా అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారు. కానీ వైస్సార్ పార్టీ ముఖ్యమంత్రి కిక్కురుమనలేదు ప్రజల ఇబ్బందులు పట్టించుకోలేదు. తర్వాత ప్రభుత్వం మారింది తెలుగుదేశం జనసేన బిజేపి కూటమి ప్రభుత్వం వచ్చింది. ప్రజలారా మీకు మేము అండగా ఉంటాము మీకు జి౦3 ఇళ్ళు ఇస్తాము మీరు కట్టిన డబ్బులు వడ్డీతో సహా మాఫీ చేస్తామని చెప్పారు. ఐతే కొంతమాత్రమే చేశారు ఇంకా చేయాల్సింది ఉన్నది. శాంక్షన్ అయిన వారు బ్యాంక్ వారి వద్ద వడ్డీ పెరిగి సిబిల్ పడిపోయి అద్దె ఇళ్లల్లో అద్దెలు కట్టలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవ్వన్నీ దృష్టిలో ఉంచుకుని అధికారులు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి అధినేతలు, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ లు మా సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రజలు మీ మీద నమ్మకంతో బలంగా కోరుతున్నారు.

# అర్జీలు పునరావృతం కాకుండా చూడాలి

**- నిర్దేశ సమయంలో నాణ్యతతో పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు18 (రిపబ్లిక్ న్యూస్)**



ప్రజల నుండి స్వీకరించే అర్జీలు పునరావృతం కాకుండా చూడాలని, నిర్దేశ సమయంలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ. అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 25, ఎంఏయూడీ 13, విద్య 10 పోలీస్ శాఖకు 9, హెల్త్ 7, ఇరిగేషన్ 4, విభిన్న ప్రతిభావంతులు 3, డీఆర్‌డీఏ 3, ఇంటర్మీడియట్ విద్య 3, పంచాయతీరాజ్ 3, విద్యుత్ 2, పౌరసరఫరాలు 2, బ్యాంకు సేవలు 2 అర్జీలు వచ్చాయి. ఇదేవిధంగా వ్యవసాయం, కళాశాల విద్య, ఎండోమెంట్, హౌసింగ్, మార్కెటింగ్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, రహదారులు భవనాలు (ఆర్ అండ్ బీ) శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీతో కలిపి మొత్తం 93 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో మంచి ఫలితాలు సాధించడంతో పాటు ప్రజా సమస్యలకు సంబంధించిన అర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించి గడువులోగా పరిష్కరించేందుకు బృంద స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందిం చేలా నిబద్ధతతో అర్జీల పరిష్కారానికి కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. అర్జీల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ రూపంలోనూ నిర్లక్ష్యం, కనిపించకూడదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్.లక్కియ, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎ.పోసిబాబు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.